## అభివృద్ధి సంక్షేమ పథకాలే లక్ష్యం

చిన్నమండెం డిసంబర్ 22 ప్రభాతవార్త:



సోమవారం రోజు ఉదయం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగు చాలతో ఘనంగా సన్మానించారు.


వైఎస్ఆర్ కడప-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 23 డిసెంబర్ 2025


## మదనపల్లె నుంచి సంతోష్‌ట్రోపికి ఇద్దరు ఎంపిక

మదనపల్లె, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



రాష్ట్రం తరపున ఫుట్‌బాల్‌ట్రోఫికి ప్రాతినిధ్యం వహించేందుకు సంతోష్‌ట్రోపికి మదనపల్లె నుంచి ఇద్దరు ఎంపికైనట్లు ఏపి ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. మదనపల్లె రూరల్ మండలంలోని సిద్దమ్మగారిపల్లెకు చెందిన బి.మహేంద్ర, పట్టణంలోని మోతీనగర్‌కు చెందిన షేక్ అబ్దుల్లాలు ఇద్దరూ సంతష్‌ట్రోపికి ఎంపికయ్యారు. డిసెంబర్ 4నుంచి 14వతేది వరకు పదిరోజులుపాటు ఈ ట్రోఫికి సంబందించి క్యాంపు నిర్వహించారు. డిసెంబర్ 17నుంచి 21వ తేది వరకు అనంతపురంలోని ఆర్‌డిటిలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో వీరు ఇద్దరు పాల్గొన్నారు. వీరి ఇద్దరు గత ఆరేళ్ళగా ఫుట్‌బాల్ క్రీడను నేర్చుకొని అంచలంచెలుగా ఎదిగి సంతోష్‌ట్రోపికి ఎంపికయ్యారు. గత 15ఏళ్ళుగా జిల్లా నుంచి ఎంపిక కాలేదని ఈ ఏడాది ఒకేసారి ఇద్దరు ఎంపిక అవ్వడంతో చాలా సంతోషంగా ఉందని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అద్యక్షులు దిలీప్‌కుమార్, కార్యదర్శి కె.మురళీధర్‌లు తెలిపారు. వీరిని డిఎఫ్ఎ మెంబర్స్ జాన్‌కామలేష్, సాగర్ మహేంద్రనాయక్, టీ.వెంకటేశ్వర ప్రసాద్, కిరణ్, అభిలాష్, నరేష్, మోహన్, నరేష్ క్రీడా భారతి సెక్రటరీ బాలాజి, తదితరులు అభినందించారు.

# జిల్లా కేంద్రం కోసం రాజంపేటలో నేడు బంద్

### సమరభేరి మోగించిన జిల్లా కేంద్ర సాధన సమితి... ర్యాలీ నిర్వహించిన భవనిర్మాణ కార్మికులు



నాకు జిల్లా కేంద్రం ప్రసాదించాలని వెంకటేశ్వర స్వామిని వేడుకుంటున్న అన్నమయ్య





జిల్లా కేంద్రం కోసం ర్యాలీ నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

రాజంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త

పుట్టిన ఊరు కన్నతల్లి కంటే గొప్పది. పుట్టిన గడ్డ ఋణం తీర్చుకో... రాజంపేట జిల్లా కేంద్రం కోసం చేస్తున్న బంద్ కు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వు. భావితరాల దృష్టి లో రాజంపేట ద్రోహి గా మిగలవద్దు అన్ని పనులు పక్కన పెట్టు. మీ వ్యాపారాలను, కార్యాలయాలను, మీ సంస్థల కార్యకలాపాలను సైతం మంగళవారం సాయంత్రం వరకు మూసి వేసి జిల్లా కేంద్రం కు సంఘీభావం తెలుపు.. అంటూ రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి పిలుపునిచ్చింది. రాజంపేట అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలు 13 రోజులకు చేరుకుంది. రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జరుగుతున్న ఉద్యమంలో భాగంగా, శేషమాంబాపురం గ్రామంలో పసుపులేటి చంద్రశేఖర్, మధుసూదన్ రాజు, కత్తి రజినీకాంత్, శివరామమూర్తి తదితరులు జేఏసీ ఆధ్వర్యంలో 13వ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రం ప్రకటించేంత వరకు వెనుతిరగము అని తేల్చి చెప్పారు. టీడీపీ గ్రామీణ అధ్యక్షుడు మేడికొండ రవికుమార్ నాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం, పాలకులు రాజంపేట ప్రజలను దగా చేశారని, దుర్మార్గంగా, అన్యాయంగా రాజంపేట అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేయకుండా, కుట్రబుద్ధితో రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా చేసి తీరని మోసం చేశారని. కూటమి ప్రభుత్వంలో, కూటమి నాయకులను మెప్పించి ఒప్పించి రాజంపేట ప్రజల ఆకాంక్షనెరవేర్చుకుంటామని అన్నారు. అంతేకాకుండా జేఏసీ నేతలు లక్ష్మీనారాయణ, గీతాంజలి రమణ, పూల భాస్కర్, సుధాకర్ వాణి, శ్రీలత, శ్రీనివాసులు, ఇంకా పలువురు జేఏసీ నేతలు ఆర్ఎస్ రోడ్డు పాత బస్టాండ్ మెయిన్ రోడ్లలో ప్రతి దుకాణం వద్దకు వెళ్లి బంద్ కు సహకరించాలని కోరారు. రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయడం వల్ల ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడతాయని, ప్రభుత్వం రాయపేట జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అన్నమయ్య జిల్లా రాజంపేట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు తాపీ మేస్త్రి లో మహా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దేవతామూర్తుల వేషాలు కూడా ఏర్పాటు చేశారు ఇందులో శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి అలాగే అన్నమయ్య వినాయక స్వామి వేషాలు గురించి ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర నుంచి కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య వేషధారి తన పేరుతో పెట్టిన అన్నమయ్య జిల్లా పెట్టారని, అది రాజంపేటలో ఏర్పాటు చేయాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ చేసిన ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. నిర్మాణ కార్మికులు ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర నుంచి పాత బస్టాండ్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ రాజంపేట జిల్లా కేంద్రం చేయాలనికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గాలి చంద్రయ్య, మహమ్మద్ హుస్సేన్, నరసింహ, పగిడి సుబ్బరాయుడు, దొంతం వెంకటసుబ్బయ్య, పరమయ గారి సుబ్రహ్మణ్యం, విడగొట్టు రమణ, బి వెంకటస్వామిరాజు, మల్లికార్జున, రంగస్వామి, కేశవ, నన్నేసాహెబ్ ,జరపటి వెంకటేష్, గణేష్, రమేష్, సురేష్, జమాల్ భాషతో పాటు పెద్ద ఎత్తున భవనిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రమాదకర గ్రామంలో పల్స్ పోలియో

ఒంటిమిట్ట డిసెంబర్ 23 ప్రభాతవార్త

ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు సోమవారం మండల పరిధిలోని బెస్తపల్లె బ్యాక్ వాటర్ అవతలి ఒడ్డున నివసిస్తున్న ప్రజల ఆరోగ్యాల దృష్ట్యా మెడికల్ ఆఫీసర్ భావన ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య సిబ్బంది పోలియో కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. అవతలి ఒడ్డున చేపలు పట్టుకొని నివసిస్తున్న సంచార కుటుంబ ప్రజల పిల్లలకు ఏటిలోని నీటి మార్గము గుండా తెప్పలో ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ ప్రజలకు ఆరోగ్య సలహాలు ఇచ్చి జాగ్రత్తగా ఉండాలని తెలుపుతూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ప్రమాదకరంగా ఎక్కువ నీటి మట్టం ,ఈదర గాలులకు విపరీతమైన అలలతో ఉన్న ఏట్లో మెడికల్ ఆఫీసర్ భావన ధైర్యంగా పడవలో ఆ ప్రాంతానికి చేరుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న సదుద్దేశంతో బాధ్యతాయుతంగా అక్కడ ప్రజలకు ఆరోగ్య సలహాలు ఇవ్వడం చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం అభినందనీయంగా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, సి హెచ్ ఓ అక్క, ఏఎన్ఎం శశికళ ఉన్నారు.





## నేడు పులివెందులకు మాజీ సీఎం వైఎస్ జగన్ రాక

పులివెందుల,డిసెంబర్ 22 , ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం పులివెందులకు వస్తున్నట్లు తాడేపల్లి కార్యాలయ వ్యక్తిగత కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23, 24, 25వ తేదీ మూడు రోజుల పాటు పులివెందుల నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 23వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా పులి వెందులకు చేరుకుంటారు. పట్టణంలోని క్యాంప్ కార్యా లయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి తన నివాసంలో బస చేస్తారు. 24వ తేదీ ఉదయం 9:30 కు రోడ్డు మార్గం ద్వారా పులివెందుల నుంచి ఇడుపులపాయ బయలుదేరి ఇడుపులపాయలోని ప్రార్థన మందిరంలో ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రాంతంలో చేస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు పులివెందులకు చేరుకొని క్యాంప్ కార్యాల యంలో ప్రజలకు అందుబా టులో ఉంటారు. రాత్రి పులివెందులలోని తన నివాసంలో బస చేస్తారు. 25వ తేదీ ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు పట్టణంలోని సిఎస్ఐ చర్చ్ లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. 10:30 గంటలకు బాక్రాపురం లోని హెలిప్యాడ్ కు చేరుకొని హెలికాప్టర్ లో బెంగళూరుకు బయలుదేరనున్నారు.

## నిరంతరాయ విద్యుత్ సరఫరా ప్రభుత్వ ధ్యేయం

కడప, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



నిరంతరాయ విద్యుత్ సరఫరాను ప్రజలకు అందించడమే లక్ష్యంగా.. విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో "కరంటోళ్ల జనబాట" అనే వినూత్న కార్యక్రమానికి సంబంధించి విద్యుత్ శాఖ వారు ప్రచురించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించి, ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా కడప జిల్లాలో వినూత్నంగా "కరంటోళ్ల జనబాట" అనే కార్యక్రమానికి విద్యుత్ శాఖ వారు శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. విద్యుత్ వినియోగదారులకు గరిష్ట స్థాయిలో సేవలు అందించడమే ఈ పోర్టల్ ప్రధాన లక్ష్యమన్నారు. సంస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని, సంతృప్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలను ఆయన తెలియజేస్తూ.. ప్రతి మంగళ, శుక్రవారాల్లో విద్యుత్ శాఖ అధికారులు నేరుగా గ్రామాలు, వాడలు మరియు హాబిటేషన్లను క్షేత్రస్థాయి పర్యటనల చేసి సందర్శిస్తారన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు మరియు ఇతర విద్యుత్ వ్యవస్థ లోపాలను అధికారులు స్వయంగా గుర్తిస్తారు. అంతేకాకుండా అధికారులు గ్రామస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి విద్యుత్ సమస్యలను తెలుసుకొని పరిశీలిస్తారన్నారు. క్షేత్ర స్థాయిలో గుర్తించిన సమస్యలను వెంటనే "కరంటోళ్ల జనబాట" ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపడతారన్నారు. విద్యుత్ శాఖవారు చేపట్టిన ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో APSPDCL కడప సూపరింటెండింగ్ ఇంజనీర్ (SE) ఎస్.రమణ, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ట్రాన్స్‌కో ఏ.ఈ, డ్రైవర్

### రైతు నుంచి రూ.15 వేలు లంచం తీసుకుంటూ

రాయచోటి టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త



రాయచోటి విద్యుత్ శాఖ పరిధిలో గాలివీడు సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ సత్యమూర్తి, అతని డ్రైవరు రైతు నుంచి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కారు. కడప రేంజ్ అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి జి సీతారామారావు ఆధ్వర్యంలో సోమవారం అవినీతిపై చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. గాలివీడు మండలం ఎగువ గొట్టివీడు గ్రామం కుమ్మర పల్లెకు చెందిన రైతు ఎర్రయ్యగారి నాగేశ్వర తన పొలం వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు గాలివీడు మండలం సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ సత్యమూర్తిని కలిశారు. పొలం వద్ద ట్రాన్స్ఫర్ ఏర్పాటుకు గత ఏడాదిలో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు ఆధారంగా ట్రాన్స్ కో అధికారులు పొలం ఫీల్డ్ వెరిఫికేషన్ చేపట్టి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆ మేరకు విద్యుత్ శాఖకు డబ్బులు కూడా చెల్లించారు. శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకున్న పొలం వద్ద ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంలో ఇంజనీరు రెండు వారాలుగా ఆలస్యం చేస్తూ వచ్చారు. విద్యుత్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు 15 వేల రూపాయలు లంచం గా ఇవ్వాలని ఆ రైతును డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో రైతు చేసేది లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు డీఎస్పీ తెలిపారు. సోమవారం రాయచోటిలోని వై జంక్షన్ శివాలయం దగ్గర రైతు యర్రయ్యగారి నాగేశ్వర నుంచి రూ.15 వేలు డబ్బులు తీసుకుంటున్న సమయంలో డ్రైవర్ ఎన్. శ్రీనివాసులతో పాటు ఏఈ సత్యమూర్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 22, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు త్రీటౌన్ పీఎస్ పరిధిలో వైఎంఆర్ కాలనీలో ఏడాదిన్నర క్రితం బాకీ డబ్బులు అడిగినందుకు హత్య చేసిన కేసులో ముద్దాయి భూమిరెడ్డి రామచంద్రారెడ్డి(48)కి యావజ్జీవ కారాగాశిక్ష మరియు రూ.3లక్షలు జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సెకెండ్ ఏడీజే కోర్టు జడ్జీ కె.సత్యకుమారి తీర్పు ఇచ్చారు. ముద్దాయి భూమిరెడ్డి రామచంద్రారెడ్డి హతుడు వెంకట మహేశ్వర్‌రెడ్డి(31)ని బాకీ డబ్బులు ఇవ్వమని అడిగి నందుకు ఇనుపరాడ్‌తో కొట్టి చురకత్తితో పొడిచాడు. దీంతో మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి ముద్దాయిని అరెస్టు చేయడం జరిగింది. సోమవారం జడ్జిమెంట్ చెబుతూ సెకెండ్ ఏడీజే జడ్జి శ్రీమతి కె.సత్యకుమారి ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ.3లక్షలు జరిమానా విధించారు. ఈ కేసులో అడిషనల్ పీపీ మార్తల సుధాకర్‌రెడ్డి తన బలమైన వాదనలతో ముద్దాయికి శిక్ష పడేలా చేశారు. డీఎస్పీ భావన పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ సెల్ నాగరాజు, నరతీటౌన్ పీసీ పవన్‌కుమార్‌రెడ్డి సరైన సమయంలో సాక్షులను కోర్టులో హాజరుపరిచి ముద్దాయికి శిక్ష పడేలా చేశారు. సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపరిచి సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి ముద్దాయికి జీవిత ఖైదు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రామసభను బహిష్కరించిన ఆరు గ్రామాల ప్రజలు

### స్వేచ్ఛగా అభిప్రాయం తెలియజేయ లేకున్నాం

రాజంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు

స్వేచ్ఛగా మా అభిప్రాయాలను తెలియజేసే అనువైన వాతావరణం లేకుండా గ్రామ సభలో ఏమి చెప్పగలమని ఆరు గ్రామాల ప్రజలు ప్రశ్నించారు. అందుకే గ్రామ సభను బహిష్కరించినట్లు రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావనను కలిసి వినతిపత్రం అందజేశారు. కొమ్మివారి పల్లెలోనే గ్రామసభను నిర్వహించాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే... మిట్టమీద పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని సింగనవారిపల్లి, సింగనవారిపల్లి హరిజనవాడ, గొంది వారిపల్లి, కొమ్మి వారి పల్లి,కొమ్మి వారి పల్లి అరుంధతివాడ,చుండువారిపల్లి గ్రామాల ప్రజలు కొమ్మి వారి పల్లె కేంద్రంగా పంచాయతీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ విభజన కోసం స్వయంగా రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్ సత్య కుమార్ లను కలిసి కోరారు. అంతేకాకుండా రాష్ట్ర గ్రామ పంచాయతీ అధికారులకు, జిల్లా రాష్ట్ర పంచాయతీ అధికారులకు సంతకాలతో లేఖలు పంపారు. దీంతో స్పందించిన అధికార యంత్రాంగం వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు సోమవారం గ్రామసభ నిర్వహించేందుకు దండోరా వేసింది. అయితే మిట్టమీద పల్లెలో స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసేందుకు అవకాశం లేదని వారుగ్రామసభనుబహిష్కరించారు. అనంతరం రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ను కలిసి వినతి పత్రం అందజేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1), ఎ (ఏ) ఆకారం స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసేందుకు తాము కోరుకుంటున్న కొమ్మివారిపల్లెలోనే గ్రామసభలు ఏర్పాటు చేసి తమ అభిప్రాయం తెలియజేసేందుకు అవకాశం ఇవ్వాలని వివరించారు. ఈ మేరకు 6 నివాస ప్రాంతాలకు చెందిన గ్రామాల తరపున ప్రతినిధులు కలిసి సబ్ కలెక్టర్కు తమ సమస్యను తెలియజేశారు.

## మున్సిపల్ పార్కు ఇంత ఘోరంగా ఉంటే ఎవరు వస్తారు?

### బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్

రాజంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త





పార్కును పరిశీలిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్

మున్సిపల్ పార్కులో కనీసం వసతులు లేకుంటే ప్రజలు ఎలా వస్తారని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ప్రశ్నించారు. సోమవారం మున్సిపల్ పార్కును ఆయన పరిశీలించారు. మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో మాట్లాడి అవసరమైన పనులు చేపట్టేందుకు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజంపేటలో యోగా వ్యాయామం చేసుకునే దానికి సరైనటువంటి వసతి సౌకర్యం లేదని దానికి సంబంధించి పార్కులో ఒక చిన్న కుటీరం వేసి ఇవ్వవలెనని యోగా నిర్వాహకులు కోరారు. పిల్లలకు ఆట వస్తువులు, ముఖ్యంగా టాయిలెట్ సౌకర్యములు మెరుగుపరచాలని విన్నవించారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

పులివెందుల, డిసెంబర్ 22 ,ప్రభాత వార్త:



రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని సమస్యల పరిష్కారానికి చొరవ చూపకుండా కేవలం ఆర్భాటాలకు మాత్రమే ఫోజులు ఇస్తున్నారనీ కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల పట్టణంలోని తన నివాసం వద్ద ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ నలుమూలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు అర్జీలు తీసుకొని సమస్యలను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని కేవలం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తప్ప ప్రజల సమస్యలను పరిష్కరించడం లో చొరవ చూపడం లేదన్నారు. రానున్నది మన ప్రభుత్వం మళ్లీ రామరాజ్యంలో జగనన్న ప్రచారంచక పాలన సాగుతుందన్నారు. ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజా దర్బార్ కు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి పట్టణాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. నడవడానికి వీలులేని వ్యక్తి సమస్యను విన్నవించుకోవడానికి రాగా తానే ఆటో వద్దకు వెళ్లి ఆ వ్యక్తి యొక్క సమస్యను అధికారులతో పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశాలు జారీ చేయడం ఎంపీ దాతృత్వానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

## టీడీపీ జిల్లా అధ్యక్షుడికి ఘన స్వాగతం

జమ్మలమడుగు, డిసెంబరు 22, ప్రభాతవార్త:

పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామంలో కడప జిల్లా నూతన టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన భూపేష్ సుబ్బరామిరెడ్డికి సోమవారం ఘన స్వాగతం పలికారు. టీడీపీ నాయకులు కాటసాని భయపురెడ్డి, బయపరెడ్డి, తిమ్మారెడ్డి, కాటసాని లక్ష్మీరెడ్డి, మహబూబ్ బాషా, మండల టీడీపీ నాయకులు తమ నేత జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై మొదటిసారి జిల్లాకు రావడంతో ఆయనకు సుద్దపల్లె గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహంలో బాణాసంచా పేలుస్తూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. సుద్దపల్లి గ్రామం నుంచి భారీ ర్యాలతో పెద్దముడియం, పాలూరు, బోడితిపురపాడు, గుళ్లకుంట, ఉప్పలపాడు మీదుగా జమ్మలమడుగుకు ఆయన చేరుకున్నారు. తమ నాయకుడికి జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన సీఎం చంద్రబాబునాయుడుకు, మంత్రి లోకేష్‌కు సహకరించిన జిల్లా ముఖ్య నేతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎద్దుల మనోహర్‌రెడ్డి, ఎద్దుల మద్దిలేటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ అమీర్‌బాషా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

### రూ. 13.90 లక్షల విలువైన 6 ఎర్రచందనం దుంగలు స్వాధీనం..

### మీడియా సమావేశంలో రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్

రాయచోటి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు ముమ్మర దాడులు నిర్వహిస్తున్నారు. టి.సుండుపల్లి మండలంలో జరిగిన తాజా దాడికి సంబంధించిన వివరాలను రాయచోటి సబ్ డివిజన్ పోలీస్ అధికారి (డీఎస్పీ) ఎం.ఆర్. కృష్ణమోహన్ సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డీఎస్పీ పర్యవేక్షణలో, రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. రోషన్, టి.సుండుపల్లి ఎస్.ఐ. ఎస్.కె.ఎం. హుస్సేన్, మరియు జిల్లా ఆర్.ఎస్.టి.ఎఫ్. ఇన్‌స్పెక్టర్ ఎ. మోహన్ కుమార్ తమ సిబ్బందితో కలిసి సోమవారం ఉదయం 11:30 గంటలకు సుండుపల్లి మండలం, గువ్వలదిన్నె వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎర్రచందనం తరలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 139 కేజీల బరువు గల 06 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 13 లక్షల 90 వేల రూపాయలు ఉంటుందని డిఎస్పీ తెలిపారు. ముద్దాయిలు ముద్దిన్ని మల్లికార్జున (33, అక్కంపల్లి) గురిగింజకుంట శ్రీనివాసులు నాయుడు (35, వీరబల్లి మండలం). నిందితులు కర్ణాటక స్మగ్లర్లతో సంబంధాలు కలిగి ఉండి, స్థానికులను అక్రమ రవాణా వైపు మళ్లిస్తున్నట్లు విచారణలో తేలింది. పరారీలో ఉన్న స్మగ్లర్ల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని డీఎస్పీ తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడితే పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించిన సి.ఐ. ఎస్.కె. రోషన్, ఎస్.ఐ. ఎస్.కె.ఎం. హుస్సేన్, రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎ. మోహన్ కుమార్ పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ, డిఎస్పీ అభినందించారు.

## గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి వేడుక

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



స్థానిక శ్రీరాముల పేట ఉపాధ్యాయ సేవా కేంద్రం లో సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం యొక్క 138 వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి సుమాంజలి అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ 1887 డిసెంబర్ 22 వ తేదీన తమిళనాడులోని ఈరోడ్ లో జన్మించారన్నారు. అలాగే 1920 ఏప్రిల్ 26నమరణించారన్నారు. ఆయన చిన్నప్పటినుండే గణితంలో అసాధారణ ప్రతిభ కనబరిచారని, పాఠ్య పుస్తకాలు లేకుండానే స్వయంగా గణిత సూత్రాలను కనుగొన్నారన్నారు. అలాగే రామానుజన్ జీవితం యువ శాస్త్ర వేత్తలకు ప్రేరణగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రామ మోహన్, పరమేశ్,రమణారెడ్డి, సాయి, కిరణ్ పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీపై అవగాహన సదస్సు

దువ్వూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవన్‌లో సోమవారం సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశాన్ని అలాగే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం వచ్చిందని వారు గ్రామాల్లోకి వెళ్లి ఉపాధి హామీ ద్వారా జరిగిన పనులను తనిఖీ చేస్తారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 6కోట్ల 64లక్షల రూపాయలు వేతనాల రూపంలోనూ ఖర్చు చేయడం జరిగిందన్నారు. గ్రామ సభల అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ముగింపు సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, ఏ ఈ సుబ్రహ్మణ్యం, ఎస్.ఆర్.పి మీరావల్లి, ఏపీవోలు వసంతకుమార్, లక్ష్మీనారాయణ, ఇందిరా ప్రియాంక, కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

దువ్వూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులపై వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు అందరూ కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ వినతి పత్రాలను స్వీకరించారు. ఎక్కువగా భూ సర్వే, ఆన్ లైన్ తదితర అంశాలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిని సంబంధిత వీఆర్వోలకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకట శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

ఓబులవారిపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండలం పోలవరం పల్లి పంచాయతీలో శ్రీ రిసి ఈఎం యూత్ స్కూల్లో సోమవారం గణిత దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యువరాజ్ మాట్లాడుతూ శ్రీనివాస్ రామానుజన్ అయ్య 1987 డిసెంబర్ 22న తమిళనాడు రాష్ట్రంలో జన్మించారని బ్రిటిష్ పరిపాలన కాలంలోనే భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త 20 వాద శబ్ద లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావులు ఒకరు శుద్ధ గణితంలో ఈయన శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ సంఖ్యాశాస్త్రం లాంటి మేధావులు గొప్ప పేరుందిన గణిత శాస్త్రవేత్తగా భారతదేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తిని ఆయన కొనియాడారు. అనంతరం పిల్లలకు ఆయన చేసిన సేవలు వివరించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్ పనుల పరిశీలన

బద్వేలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రధాన రద్దీ కూడలిగా గుర్తింపు పొందిన నాలుగు రోడ్ల కూడలిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ట్రాఫిక్ సిగ్నల్ పనులను సీఐ లింగప్ప ఆధ్వర్యంలో పోలీసు, మున్సిపల్ అధికారులు పరిశీలించారు. పెరుగుతున్న వాహన రద్దీని నియంత్రించి, ప్రమాదాలను నివారించే లక్ష్యంతో ఈ ట్రాఫిక్ సిగ్నల్‌ను ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ లింగప్ప మాట్లాడుతూ, ట్రాఫిక్ సిగ్నల్ ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా, వాహనదారులు, పాదచారులు సులభంగా ఉపయోగించుకునేలా ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు మరియు సిగ్నల్ ఏర్పాటు చేసే టీమ్‌కు సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్సై సత్యనారాయణ కూడా పాల్గొని, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పలు సూచనలు చేశారు.

## సీసీఎస్ నూతన ఏడాద డైరీ ఆవిష్కరణ

జమ్మలమడుగు, డిసెంబరు 22, ప్రభాతవార్త:

జమ్మలమడుగు డిపో మేనేజర్ కె.సుబ్బమ్మ సీసీఎస్ నూతన సం వత్సరం డైరీని సోమవారం ఆవిష్కరించారు. అనంతరం డిపో మేనేజర్ మా ట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం కార్గో డోర్ డెలివరీ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని ఫడ్ అలాగే శబరిమల వెళ్ల అ య్యప్ప స్వామి భక్తులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానా లకు చేరాలని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు కూడా ఆర్టీసీ అవలంభిస్తున్న పథ కాలను ప్రజలకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూఏ డిపో కార్యదర్శి ఎంజీసీఓ రెడ్డి, అడిషనల్ కార్యదర్శి నాగేంద్ర, గ్యారేజీ కార్యదర్శి ఎస్ఎం వలీ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కల మ్యాపింగ్ కార్యక్రమం తనిఖీ

కలికిరి, డిసెంబరు 22, ప్రభాతవార్త:

పల్స్‌పోలియో చుక్కల కార్యక్రమాన్ని జిల్లా ఆర్‌బీఎస్‌కే (రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం) కోఆర్డినేటర్ మరియు పీపీఐ కార్యక్రమం జిల్లా పరిశీలకులు డా.శివప్రతాప్ పోలియో చుక్కల మ్యాపింగ్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని కలికిరి సచివాలయం–2 పరిధిలో గల ఇందిరమ్మ కాలనీ గుడిసెలలో మరియు కలికిరి సచివాలయం–3 పరిధిలో గల మాదిగపల్లి గుట్టపై గల గుడిసెలలో ఉన్న 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆదివారం వేసుకోని వారికి సోమవారం పోలియో చుక్కలను వేయడం జరిగింది. ఆరోగ్య సిబ్బంది విచారణ చేసి మంగళవారం కూడా ఇంటింటికి వెళ్లి వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడికుర్తి వైద్యులు డా.కావ్యగంధ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహ్మద్ రఫీ, ఎంఎల్‌హెచ్‌పీ నాగవేణి, సీనియర్ ఏఎన్ఎం నఫీషా, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

కడప క్రైం, డిసెంబరు 22, ప్రభాతవార్త:



కడప జిల్లా పోలీసు కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 127 ఫిర్యాదులు పీజీఆర్ఎస్‌కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ట్రైనీ కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ

కడప క్రైం, డిసెంబరు 22, ప్రభాతవార్త:

కొత్త తరం పోలీసింగ్‌కు అనుగుణంగా అనుభవజ్ఞులైన పోలీసు అధికారులు ఇచ్చే శిక్షణను ట్రైనీ కానిస్టేబుళ్లు సద్వినియోగం చేసుకొని సమర్థవంతంగా పోలీసు శాఖలో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. సోమవారం నగర శివార్లలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో అనంతపురం జిల్లాకు చెందిన సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్లు 194 మందికి, అలాగే 11వ బెటాలియన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందే ఏపీఎస్‌పీకి ఎంపికైన కానిస్టేబుళ్లు 390 మందికి 9 నెలల పాటు ఇచ్చే ట్రైనింగ్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా పోలీసు కానిస్టేబుల్ శిక్షణకు వచ్చిన వారికి ఎస్పీ అభినందనలు తెలిపారు. ట్రైనింగ్‌లో భాగంగా నిర్దేశిత ప్రమాణాలతో నిర్వహించే మిడ్ టర్మ్ ఫైనల్ పరీక్షలను తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో 11వ బెటాలియన్ కమాండెంట్ కె.ఆనందరెడ్డి, అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాష్‌బాబు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి.రమణయ్య, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం, కడప నగరంలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## టిడిపి, వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలకు కౌన్సిలింగ్

నిమ్మనపల్లె, డిసెంబర్ 22 ప్రభాతవార్త:



అన్నమయ్యజిల్లా నిమ్మనపల్లె మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ఘర్షనలు, బ్యానర్లు చించడం వంటి ఘటనలకు సోమవారం నిమ్మనపల్లె ఎస్ఐ విష్ణునారాయణ ఒకొక్కరిని తీసుకొని వేర్వేవేర్వుగా స్టేషన్‌కు పిలిపించి టిడిపి, వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలను పలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

## స్వర్ణ పంచాయతీ పనులను వేగవంతం చేయండి

వేంపల్లి: డిసెంబర్ 22 (ప్రభాత వార్త)



కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు వేంపల్లి మేజర్ పంచాయతీలో స్వర్ణ పంచాయతీ పనులను వేగవంతం చేయాలని మండల తెదేపా కన్వీనర్ సింగారెడ్డి రామ ముని రెడ్డి, మండల తెదేపా ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర కోరారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఈవో నాగభూషణ్ రెడ్డిని కలిశారు. పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు, తాగు నీటి సమస్య పైన చర్చించారు.ఈ విషయం లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. పంచాయతీ పనులను పూర్తి చేసి ఇక పన్నులు ఇంటి కులాయిల డిపాజిట్లు ఇతరత్రా అన్ని ఆన్లైన్ ద్వారానే ప్రజల నుంచి వసూలు చేయాలని కోరారు.

## కాంగ్రెస్‌పై మోడీ వ్యాఖ్యలు హాస్యాస్పదం..

వేంపల్లి: డిసెంబర్ 22 (ప్రభాత వార్త)



కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేకి అని, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ చొరబాటుదారులు అస్సాంలో స్థిరపడేటందుకు కాంగ్రెస్ అన్ని విధాల సాయం చేస్తున్నదని, కాంగ్రెస్ రైతుల్ని విస్మరించిందని అస్సాంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్టున్నాయి నరేంద్ర మోడీ వ్యాఖ్యలు అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. అస్సాంలో 2016 నుంచి బిజెపి అధికారంలో ఉంది. 2014 నుంచి కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది. మరి అస్సాంలో చొరబాటు దారులు ఉంటే దానికి ఎవరు కారణం బిజెపి కాదా? అని తులసిరెడ్డి సూటిగా ప్రశ్నించారు.

## అయ్యస్వాములకు ఆర్థిక సాయం

కలికిరి, డిసెంబరు 22, ప్రభాతవార్త:

కలికిరి మండలం వైసీపీ ప్రధాన కార్యదర్శి కంభం ద్వారకనాథ్‌రెడ్డి తన దాతృత్వం చాటుకున్నారు. గుట్టపాలెం పంచాయతీ ఎల్లంపల్లె గ్రామంలో గ్రామస్థులు అయ్యప్పస్వామి మాల దరించారు. వారు 40 రోజులు అయ్యప్ప మాల ధరించి సోమవారం శబరిమలకు బయలుదేరారు. అదే గ్రామానికి చెందిన కంభం ద్వారకనాథ్‌రెడ్డి దైవభక్తితో పాటు తన గ్రామంలోని గ్రామస్థులు అయ్యప్పమాల ధరించి శబరిమలకు వెళ్తుండడంతో తన వంతు సహాయ సహకారాలు అందించాలని స్వాములకు ఆర్థిక సాయం అందించారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం..

కలికిరి, డిసెంబరు 22, ప్రభాతవార్త:



కలికిరి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం భారతీయ మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138 వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయిని జయమ్మ అధ్యక్షతన జరిగింది. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో విద్యార్థినిలు రామానుజన్ జీవిత చరిత్ర, ఆయన చిన్ననాటి కష్టాలు, స్వయం కృషితో ప్రపంచ ప్రసిద్ధి చెందిన గణిత శాస్త్రవేత్తగా ఎదిగిన తీరు గురించి వివరించారు. గణితాన్ని భయంగా కాక ఆసక్తితో నేర్చుకుంటే జీవితంలో ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు గణిత సంబంధిత నమూనాలు, చార్టులు ప్రదర్శించడంతో పాటు రామానుజన్ కనుగొన్న సూత్రాల ప్రాముఖ్యతను వివరిస్తూ నమూనాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రోత్సహిస్తూ గణితంపై ఆసక్తిని పెంపొందించేలా మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు దీప, రజిత, త్రివేణి, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి.

తంబళ్లపల్లె డిసెంబర్ 22 ప్రభాతవార్త ః

మండలంలో పేకాట స్థావరాలపై తంబళ్లపల్లె ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి సారథంలో దాడి చేశారు. పరస తోపు పంచాయితీ దాదం వడ్డిపల్లి సమీపం లోని బోడిగుట్ట సమీపంలో పేకాట ఆడుతుండగా ఎస్సై తన సిబ్బందితో దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకోగా ఐదు మంది పరార్ అయ్యారు. నిందితులపై కేసు నమోదు చేసి వారి నుండి రూ 16,790 సొమ్ము, నాలుగు మొబైల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు, స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు హాజరు పరచ నున్నట్లు ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ పేకాట దాడిలో ఏఎస్ఐ నజీర్ భాష, సిబ్బంది శివశంకర్ రెడ్డి, వెంకటేష్, మహిళా పోలీస్ మంజుల పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పేరు మార్చడం బాధాకరం

బద్వేలు ,డిసెంబర్ 22, ప్రభాత వార్త




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం ప్రభుత్వం చేస్తున్న ఎన్డీప ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను తిప్పి కొట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ .చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం ఎన్డీఏ ప్రభుత్వం తీరును నిరసిస్తూ వైయస్సార్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపిఎ ప్రభుత్వంపై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌళిక స్వభావం కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ అండ్ అజీవిక మిషన్ (విబిజి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి"రాంరాం" పలకనున్నది. ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమే అన్నారు. శీతాకాల పార్లమెంటు సమావేశాలలో పార్లమెంట్ సభ్యులు పెద్ద ఎత్తున నిరసన గల మెప్పిన హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడం అప్రజాస్వామికమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎంపిడిఓ

రామసముద్రం డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం కార్యదర్శులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపిడిఓ గపూర్, ఎంపిడిఓ 2 అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు పంచాయతీ అధికారులు సచివాలయం ఉద్యోగులు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించి యాప్ నందు నమోదు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి చేయాలన్నారు.ఇంటి పన్నులు, చెరువులు వేలం పై దృష్టి పెట్టాలని, గ్రామాల్లో పారిశుద్ధం, తాగు నీటి, విద్యుత్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపిడిఓ గపూర్, అన్నపూర్ణ, ఇంజనీర్ లు, పంచాయతీ సెక్రటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామివారికి ప్రత్యేక పూజలు

రామసముద్రం డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని దిగువ పేటలో వెలిసిన శ్రీ చంద్రశేఖర్ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బాలాస్వామి ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా ఘనంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయ శుద్ధి చేసి చంద్రశేఖరస్వామి, పార్వతి దేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు.అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామిని దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.స్వామిని దర్శించు కున్న భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.రాత్రి ఆలయంలో అన్న దాన కార్యక్రమం ఉభయ దారులు యల్. మాధవి ఆదేప్ప కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.స్వామివారిని దర్శించుకున్న రామచంద్రారెడ్డి, మీనాక్షి సాయి, రేవతి, కృష్ణవేణి రేణుక తదితర భక్తులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారం

లక్కిరెడ్డిపల్లి: డిసెంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని మద్దిరేవుల ఈడికి పల్లె గ్రామానికి కొద్ది రోజుల నుండి తాగునీటి సమస్య అధికంగా ఉండడంతో సర్పంచ్ తుమ్మర చంద్రమ్మ పంచాయతీ అధకారులు కలిసి సోమవారం మోటార్ పైపులు ఏర్పాటు చేశారూ ఈ సందర్భంగా సర్పంచి తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ గ్రామంలో రెండు బోర్లు ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతున్నదని, ఒకబోరు నుంచి వచ్చే నీరు ఫ్లోరైడ్ సమస్య తలెత్తి త్రాగడానికి ఉపయోగకరంగా ఉన్నందున , గ్రామంలోని మంచినీటి కోసం మరొక బోర్ గతంలో పనిచేస్తూ ఉండెడిది ఆ బోరు చెడిపోవడం వల్ల అందులోని పైపులు తుప్పుపట్టి పాడవడంతో గ్రామస్తులు కోరిక మేరకు నూతనంగా కొత్త మోటరు, పైపులు, కేబుల్ వైరును ప్రస్తుతం అమర్చడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఫ్లోరైడ్ వాటర్ సమస్య వల్ల త్రాగునీరు కొని త్రాగెడి వారమని ప్రస్తుతం మరో బోరు బిగించడం వల్ల త్రాగునీటి సమస్య తీరడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ,సెక్రెటరీ రజనీష్ రెడ్డి, ఈఓపిఆర్డి ఉషారాణి, ఎంపీడీవో రెడ్డయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు

రామసముద్రం డిసెంబర్22 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలోని హరితా డిజేబుల్ ఓల్డేజ్ చారిటేబుల్ ట్రస్ట్ సభ్యులు సోమశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు నడుమ కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ముఖ్య అతిధులుగా ఫాదర్ డాక్టర్ చంద్ర కిరణ్, ఫాదర్ ఫీటర్ విచ్చేసి శాంతి ప్రార్థనలు నిర్వహించారు. వీరు మాట్లాడుతూ శాంతి, కరుణ,దయ ఓర్పు వంటి సమాజ హిత లక్ష్మణా లను జీసస్ ప్రభోదించారని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం పెద్దలకు, పిల్లలకు బట్టలు పంపిణీ చేశారు. విందు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్నా డాక్టర్ చంద్రకిరణ్, ఫీటర్, సోమశేఖర్, హరిత, బాబు, వివేక్,జో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 22 ప్రభాత వార్త



2026 నూతన సంవత్సరము సందర్భముగా ప్రొద్దుటూరు కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు అధ్యక్షుడు బొగ్గుల సుబ్బారెడ్డి సోమవారం బ్యాంకులో జరిగిన పాలకవర్గ సమావేశము నందు 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. సదర సమావేశమునకు బ్యాంకు సీఈవో, వైస్ ప్రెసిడెంట్ బియస్ మహమ్మద్ గౌస్, డైరెక్టర్లు ఎల్లాల కుమార్ రెడ్డిసీతారామయ్య,కిషోర్ కుమార్,సురేష్, డైరెక్టర్ రాంభూపాల్ రెడ్డి, గోదిన గంగాధర్ గంగాధర,సురేంద్రనాథ్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి,ఖలీల్ బాష,యల్.వి. రమణారెడ్డి, ఓబుళరెడ్డి,సూర్యనారాయణ రెడ్డి,నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

## జిల్లా సాధనకు నందలూరులో బంద్‌కు పిలుపు

నందలూరు డిసెంబర్ 22 ప్రభాతవార్త:

రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలనే డిమాండ్‌తో చేపడుతున్న ఉద్యమంలో భాగంగా మంగళవారం నందలూరులో సంపూర్ణ బంద్ నిర్వహిస్తున్నట్లు జేఏసీ నాయకులు తిప్పాయపల్లి ప్రశాంత్, రుద్రరాజు సాయిరాజు ,రాజోలు సురేంద్ర, బోనాసి వంశీ, కరీముల్లా ఇబ్బు , ఆనాల మధు యాదవ్, సయ్యద్ అమీర్, గంధం గంగాధర్, గురువుగారి వాసు, జుల్ఫికర్, సురేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే క్రమంలో నందలూరులో బంద్‌కు పిలుపునిచ్చినట్లు చెప్పారు. పార్టీలకతీతంగా అన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, పట్టణంలోని వ్యాపారులు, ప్రభుత్వ–ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఐక్యంగా ముందుకు వచ్చి, ప్రజల మద్దతుతో స్వచ్ఛందంగా బంద్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ బంద్‌కు సహకరించి రాజంపేట జిల్లా కేంద్రం సాధనకు సంపూర్ణ మద్దతు తెలపాలని జేఏసీ నాయకులు కోరారు.

## పేర్లు మార్చే ప్రభుత్వం మోడీ ప్రభుత్వం

పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:



కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనేక పథకాలకు పేర్లు మార్చుకుంటూ పబ్బం గడుపుకుంటున్న ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని ఇది పేర్లు మార్చే ప్రభుత్వమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విబిజి రామ్‌జి అని పేరుతో పాటు ఆ పథకం యొక్క పూర్తి స్వరూపమే మార్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహమ్మద్, సోహెల్, మూర్తి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను టెట్ రాయమండం తగదు

పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయులను టెట్ అర్హత కలిగిన ఉండాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉపసంహరించుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరులతో ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్న వారిపై మరల టెట్ అర్హత సాధించిన వారిని ఉద్యోగం కొన తాగిస్తామని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనకకి తీసుకోవాలన్నారు. లేని యెడల ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కోర్టుకు , జాతీయ మానవ హక్కుల కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

మదర్ థెరెసా ఫౌండేషన్ వందలాది కుటుంబాలకు చేయూతని స్తోంది. ఈ క్రమంలో పోరుమామిళ్ల మండలం చిన్న ఎరసాల హరిజనవాడకు చెందిన గంట ప్రభుదాసు పేగుకు సంబంధించిన తీవ్రమైన జబ్బు కారణంగా మూడు ఆపరేషన్లు చేయించుకొని, ప్రస్తుతం పూర్తిగా మంచానికే పరిమితమై, ఉపాధి లేక కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో మదర్ థెరెసా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి సూచనల మేరకు, గంట ప్రభుదాసు కుటుంబానికి ప్రతినెలా నిత్యవసర సరుకులు అందించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గంటా రమణయ్య, గంట తిరుపాలయ్య, ముత్యాల రామయ్య, ఫౌండేషన్ సభ్యులు భాషా, నవీన్, మురళితో పాటు స్థానిక సేవాభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కలసపాడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కరణం వారి పల్లె లో సోమవారం జాతీయ గణిత దినోత్సవం ను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గానుగ పెంట రమణ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీనివాస్ రామజన్ చిత్ర పటం నకు పూలమాల వేసి ఆయనకు నివాళులు అర్పించి, అనంతరం 5వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా బి. కోడూరు మండల విద్యాశాఖ అధికారి గాజులపల్లె రాజశేఖర్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమణయ్య సర్, ఎస్‌టియు నాయకులు పి. రమణ రెడ్డి, అపస్ నాయకులు యస్. చెన్నయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు జె. వెంకటసుబ్బయ్య, ఎం. రామకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు ఈ. బాలజోజి, తల్లి తండ్రులు, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైన్ షాపులో చోరీ

కలసపాడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

కలసపాడు మండల కేంద్రంలోని వెంకటేశ్వర వైన్ షాపులో ఆదివారం రాత్రి సమయంలో దొంగతనం జరిగిందని షాప్ యజమాని తెలిపారు. సోమవారం ఉదయం విషయం తెలుసుకున్న ఎస్ఐ సుభాన్ ఘటన స్థలాన్ని చేరుకొని రేకుల పైకి పరిశీలించారు. విలేకరులు ఎస్ఐని అడగగా షాపులో రెండు లక్షల 50 వేలు డబ్బులు ఉన్నదని వైన్స్ షాప్ లో పనిచేసే పిల్లలు తెలిపారన్నారు. అలాగే సీసీ కెమెరాల సిపిని తీసుకెళ్లారని తెలిపారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

## చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

సిద్ధవటం డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని మూలపల్లి గ్రామ పంచాయతీ గుండ్లమూల గ్రామంలో సోమవారం వల్లూరు మండలము పెద్ద లేవాక హరిజనవాడ గ్రామానికి చెందిన పెద్దపిల్లోల్ల రెడ్డయ్య (40) ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. కడపకు చెందిన షేక్ చాన్ బాషా అనే కాంట్రాక్టర్‌కు చెట్లు కొట్టే పనిలో భాగంగా రెడ్డయ్య చెట్టును యంత్రంతో కోస్తుండగా చెట్టుకొమ్మ క్రిందకు పడే క్రమంలో ప్రమాదవశాత్తుగా కొమ్మ తగిలి రెడ్డయ్య కిందకు పడి మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న బంధువులు మూలపల్లి గ్రామానికి విచ్చేశారు. విషయాన్ని తెలుసుకున్న సిద్ధవటం ఎస్సై మహమ్మద్ రఫీ సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు.

## విద్యుత్ ఘాతంతో యువకుని మృతి...

ఖాజీపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



సోమవారం నాడు ఖాజీపేట మండలం కె.సుంకేసుల గ్రామానికి చెందిన యువకుడు విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. ఖాజీపేట మండలం కె.సుంకేసుల గ్రామానికి చెందిన చెన్నూరు శివప్రసాద్ రెడ్డి ఇంటి నిర్మాణ పనులు చేస్తూ జీవనం గడిపేవాడు. ఎప్పటిలాగే సోమవారం నాడు ఇంటి నిర్మాణ పనుల నిమిత్తం వెళ్లాడు. నాగపట్నం పొలాల్లో నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి స్లాబు వేసే పనిలో భాగంగా మూస వేయటానికి పక్కనే అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలను తొలగిస్తుండగా చెట్టుకొమ్మలు ఇంటి పైభాగన గల విద్యుత్ తీగలను తగలడంతో ఒక్కసారిగా విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. వెంటనే పక్కన ఉన్న తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శివప్రసాద్ రెడ్డి మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కి తరలించారు. మృతునికి భార్య మూడు సంవత్సరాల లోపు వయసు గల ఇద్దరు చిన్నారులు ఉన్నారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినప్పటికీ స్వయం శక్తితో ఎదుగుతూ గ్రామంలో మంచి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్న శివప్రసాద్ రెడ్డి అందరిలో కలుపుగోలుగా ఉంటూ చిన్న వయసులోనే మృత్యువాత పడటంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వంశీధర్ తెలిపారు.

## ఇల్లూరు లో క్రిస్మస్ కానుకలు పంపిణీ

ఎర్రగుంట్ల, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

పరిధిలోని ఇల్లూరు గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మోపూరి కృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మోపురి దస్తగిరి రెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుదీర్ రెడ్డి చేతుల మీదుగా కానుకలను పంపిణీ చేశారు సోమవారం రాత్రి గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీలోనే క్రిస్మస్ కుటుంబ సభ్యులందరికీ సుమారు 60 కుటుంబాలకు 25 కిలోల బియ్యం ప్యాకెట్ తో పాటు 16 రకాల నిత్యవసర సరుకులు మరియు 500 రూపాయల నగదును ఇంటి ఇంటికి అందజేశారు వైఎస్ఆర్సిపి నాయకుడు దస్తగిరి రెడ్డి గత ఐదు సంవత్సరాలుగా క్రిస్మస్ పండుగ ముందస్తుగా గ్రామంలో ఉన్న క్రిస్టియన్ సోదరులందరికీ ఉచితంగా ఉచితంగా క్రిస్మస్ కానుకలను అందజేస్తూ ఉన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు,



## ఆక్రమణ ఆపాలంటూ వినతి

పీలేరు డిసెంబర్ 22 , ప్రభాతవార్త:



తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పట్టణ సమీపంలోని ముదుపులవేముల రెవిన్యూ గ్రామం గద్దగుంట పల్లి రైతులు, ప్రజలు సోమవారం పీలేరు తహసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి మా గ్రామ సమీపంలో ఉండే గుట్ట దురాక్రమణ నిలుపుదల చేయాలని తహసిల్దార్ శివకుమార్ కు వినతి పత్రం అందజేశారు. అక్కడ ఓ వ్యక్తి కోళ్ల ఫారం ఏర్పాటు చేసుకుని తన స్థలమే కాకుండా గుట్ట స్థలాన్ని ఆక్రమించాడని ఆరోపించారు. స్పందించిన తహసిల్దార్ సంబంధిత రెవెన్యూ సిబ్బందిని ఆదేశించడంతో ముదుపులవే ముల, బోడుమళ్ళు వారి పల్లి వీఆర్వో, విలేజ్ సర్వేర్, లు రెవిన్యూ సిబ్బంది దురాక్రమణ జరుగుతున్న గుట్ట ప్రాంతాన్ని కొలతలు వేసి పరిశీలన చేశారు. పూర్తిస్థాయిలో నివేదిక తయారుచేసి హద్దులు చూపించే వరకు ఎవరు ఎటువంటి పనులు చేయరాదని ఆదేశించారు. తాసిల్దార్ వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురగయ్య రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో ఎస్‌సి వార్డులకు ప్రాధాన్యత ఇవ్వండి

మదనపల్లె, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



కౌన్సిల్‌లో మాట్లాడుతున్న దృశ్యం

మున్సిపాలిటిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ కేటాయింపుల్లో అభివృద్ధి పనులకు సంబంధించి ఎస్‌సి, ఎస్‌టి వార్డులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి కోరారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ బడ్జెట్ సమావేశంతో పాటు అత్యవసర సాధారణ సమావేశాలు జరిగాయి. 2025-26కు సవరించిన బడ్జెట్ అంచనాలను 2026-27కు మున్సిపల్ అధికారులు తయారు చేసిన రూ.120కోట్లతో బడ్జెట్ అంచనాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ మాట్లాడుతూ మున్సిపల్ యాక్ట్ ప్రకారం ఎస్‌సి వార్డులకు కేటాయించిన నిధులను వారి వార్డుల్లోనే అభివృద్ధి పనులకు ఖర్చు చేయాలన్నారు. మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ మాట్లాడుతూ పదినెలలుగా వివిధ రూపాల్లో మున్సిపాలిటికి రావాల్సిన స్టాంప్ డ్యూటి, ప్రకటన చార్జీల రూపంలో వచ్చిన ఆదాయం, వాహనాలకు సంబందించిన డీజల్, ఇన్సూరెన్స్‌కు ఖర్చుచేసిన వ్యయాలను, ట్రేడ్ లైసెన్స్‌ద్వారా వచ్చిన ఆదాయాలను కౌన్సిల్‌కు తెలపాలన్నారు. కౌన్సిల్ అత్యవసర సమావేశాల్లో ప్రవేశపెట్టిన అంశాలను, సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టిన అంశాలను ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మెన్ నూర్‌అజాం, కమీషనర్ ప్రమీల, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌భూములతో సభ్యులకు సంబంధం లేదు

### నూర్‌జాన్ బేగం, శావల్‌బేగంలు వెల్లడి

మదనపల్లె, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

టిప్పు సుల్తాన్ ప్రాంగణంలో ఉన్న వక్ఫ్‌భూములతో జాబీయా మసీదు కమిటీ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదని భూ యజమానులుగా పేర్కొంటున్న నూర్‌జాన్‌బేగం, శావల్‌బేగం, శంకర్‌రెడ్డిలు వెల్లడించారు. సోమవారం వారు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వక్ఫ్‌భూములకు సంబంధించి వక్ఫ్‌బోర్డుకు తమకు హైకోర్టులో కేసులు జరుగుతున్నాయన్నారు. జామియా మసీదు కమిటీ సభ్యులు అనవసరంగా భూములను ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారన్నారు. వారికి ఈ భూముల్లో ఎలాంటి హక్కు లేదన్నారు. 30ఏళ్ళ క్రితమే ఈ భూములు సబ్‌డివిజన్ అయ్యాయన్నారు. సర్వే నెంబర్లు 130, 144లో వక్ఫ్‌భూములు ఉన్నాయని కోర్టు తీర్పు అనంతరం ప్రవేశించడం జరుగుతుందన్నారు. ఈ భూములకు సంబంధించి తాము ఎలాంటి నకిలీ పత్రాలు సృష్టించలేదని భూములకు సంబంధించి ఓరిజనల్ డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని జామియా మసీదు కమిటీ సభ్యులు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. కోర్టు తీర్పు ప్రకారం వ్యవహరిస్తామన్నారు.

## ట్రాఫిక్ సమస్యపై చర్యలు తీసుకోండి

మదనపల్లె, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



డైరెక్టర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

పట్టణంలో ట్రాఫిక్ సమస్య జఠిలంగా ఉందని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్‌కుమార్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం విస్తరిస్తుండడం వల్ల రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపాలిటి ఏర్పడిన తొలినాలల్లో ఉండే రోడ్లు ఇప్పటికి పట్టణంలో ఉన్నాయన్నారు. జనాభా పెరుగుదల, వాహనాల సంఖ్య పెరగడం, రోడ్లు ఆక్రమణలకు గురికావడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. పండుగల సమయాల్లో రోడ్లు ట్రాఫిక్ జామ్ అయి వాహనాలు నిలిచిపోవడం జరుగుతుందన్నారు. అధికారులు స్పందించి రోడ్లుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

తొండూరు డిసెంబర్ 22 ప్రభాతవార్త :



మండలం అగడూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గణిత దినోత్సవం సందర్భంగా గొప్ప గణిత శాస్త్రవేత్త వ్యవస్థాపకుడు శ్రీనివాస రామానుజన్‌కు నివాళులర్పించడానికి ఒక గొప్ప అవకాశం కలిగినదని భారతదేశంలో ప్రతి సంవత్సరము డిసెంబర్ 22న గణిత దినోత్సవాన్ని జరుపుకుంటాము ఈ కార్యక్రమ నిర్వహణకు కారణము విద్యార్థులకు గణితం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ గణితంపై అవగాహన ఆసక్తి పెంపుదల సృజనాత్మకతను ప్రోత్సహించడం ద్వారా వారిలో నైపుణ్యత పెరిగి మంచి మార్కులు సంపాదించుటకు ఎంత దోహదపడుతుందన్నారు. గణిత ఉపాధ్యాయులైన గుజ్జుల రాజా మరియు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. బాబు రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాత పద్ధతుల్లో కొనసాగించాలి

లక్కిరెడ్డిపల్లి; డిసెంబర్ 22, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతుల్లోని పనులు కొనసాగించాలని సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి కొమ్ము ఓబులే మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి వ్యతిరేకిస్తున్నామన్నారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రాలు మీద భారం పెంచే విధంగా అడుగులు వేస్తుందని, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, అనంతరం తాసిల్దార్ క్రాంతి కుమార్ కు వినతి పత్రం సమర్పించారు, కే ఆంజనేయులు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిలంకూరులో 22 తులాలు బంగారు చోరీ

యర్రగుంట్ల, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో సాన నగర్‌లో నివాసం ఉన్న దుద్దే రమేష్ శెట్టి ఇంట్లో సోమవారం 22 తులాల బంగారు నగలను గుర్తు తెలియని దుండగులు అపహరించారాని సిఐ విశ్వనాథ రెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు వృత్తి రీత్యా ప్రచార సరుకులు అమ్ముకునే క్రమంలో దుకాణంలో ఉదయం నుండి సాయంకాలం వరకు ఇంటికి తాళాలు వేసి దుకాణం అయిపోయిన తర్వాత ఇంటికి తిరిగి వచ్చే సమయనికి తాళాలు రంపంతో కోసి ఇంట్లోకి వెళ్లి బీరువా పగలగొట్టి 22 తులాలు బంగారు నగలు దుండగులు దొంగలించడడంతో గమనించిన భార్యాభర్తలు 100కు కాల్ చేయగా, అనంతరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని తనిఖీ చేసి అపరాహరణకు గురైన వస్తువుల వివరాలు సేకరించారు. సోమవారం సంఘటన జరిగిన ఇంటిని జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరావు, జమ్మలమడుగు అర్బన్ సీఐ నరేష్ బాబు పరిశీలించి క్లూస్ టీమ్‌ను పిలిపించి నమూనాలు సేకరించారు. బాధితులు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రాజంపేట సాధనకు వైసిపి నాయకుల సంఘీభావం

రైల్వేకోడూరు డిసెంబర్ 22 ప్రభాతవార్త



పట్టణంలో ఈజెఏసి నిర్వహిస్తున్న రిలే నిర్వహణ దీక్షకు సోమవారం వైసీపీ నాయకులు కే శ్రీనివాసులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డిలు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఈ జెఏసి అధ్యక్షులు ముత్యాల పెంచలయ్య, ఎస్ఎన్ శ్రీనివాసులు, ఎం వి కుమార్, విక్టరీ స్కూల్ నరసింహారెడ్డి, శ్రీ సాయి బాలాజీ పాఠశాల అధినేతలు శ్రీనివాసరాజు, బాబుల ఆధ్వర్యంలో ఆచార్యుల దీక్షకు సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రామిరెడ్డి ధ్వజరెడ్డిలు మాట్లాడుతూ అన్ని రంగాలకు రాజంపేట ముందంజలో ఉందని ప్రస్తుత పాలకమండలి రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని ఇదే మా డిమాండ్ అన్నారు. ఈ కార్యక్రమంలో చెవ్వు శ్రీనివాసుల రెడ్డికిషోర్‌రెడ్డి, కొప్పల శంకరయ్య నంద బాలప్రసాద్ షఫీ అనంతరాజుపేట నాయకులు సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు నాయిని హరికృష్ణ రెడ్డి దమ్ము రఘు యనమల మహేష్ గుని శెట్టి రమేష్ మైనార్టీ నాయకులు అన్వర్ భాష ముజీబ్ రమణారెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు.

## ఆకస్మితంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

ముద్దనూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



మండలంలోని ఓబులాపురం గ్రామంలో సోమవారం ఉదయం తడి చెత్త పొడి చెత్త పారిశుధ్యం అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ, ఆకస్మితంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో తిరుగుతూ ప్రజల సమస్యలపై ఆరా తీశారు. డిఎల్పిఓ రామాంజనేయులు పాల్గొని గ్రామ ప్రజలకు పాలు పారిశుద్ధం పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, సచివాల సెక్రెటరీ నరేంద్ర, వెంకట కృష్ణారెడ్డి, ప్రేమ నాథ్ రెడ్డి, రాజారెడ్డి నరేందర్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షురాలిగా వెన్నపూస పుష్పలత

ముద్దనూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఛాంబర్‌లో నూతన మండల అధ్యక్షురాలిగా వెన్నపూస పుష్పలత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎంపీపీగా నన్ను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక లీడర్‌కు కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపుతూ అదే విధంగా ముద్దనూరు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆమె తెలిపారు. అనంతరం ఆమెని పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కోడిగుండ్లపల్లె వెంకటరెడ్డి వేర్పుచర్ల మణికంఠ రెడ్డి నల్లబల్లె రామారెడ్డి కోఆప్షన్ మెంబర్ కదిరి భాష, జగదీశ్వర్‌రెడ్డి రమేష్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణిత శాస్త్ర కోవిదుడు శ్రీనివాస్ రామానుజన్

పెద్దమండెం డిసెంబర్ 22 ప్రభాతవార్త



గణిత శాస్త్ర కోవిదుడు శ్రీనివాస రామానుజన్ యొక్క 1729 యొక్క ప్రాధాన్యతను గణిత శాస్త్ర ఉపాధ్యాయులు సురేష్ కుమార్ రెడ్డి శేఖర్ రెడ్డి శశికళలు విద్యార్థులకు వివరించారు. సోమవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ సందర్భంగా ప్రదర్శించినట్లు కలిచర్ల హైస్కూల్ నందు 6 నుండి 9వ తరగతి విద్యార్థులు 80 పైగా ప్రదర్శనను నిర్వహించారు అని ఎంఈఓ మనోహర్ తెలిపారు. అలాగే మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ వీరార్జున ఆధ్వర్యంలో గణిత శాస్త్ర ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు భాగ్యమ్మ విశ్వనాథ సురేందర్ రెడ్డి మీనా నాగలక్ష్మి ్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐటీయూ మహాసభను జయప్రదం చేయాలి

బద్వేల్ అర్బన్, డిసెంబర్ 22 ,ప్రభాతవార్త



ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ మైదుకూరు డివిజన్ బద్వేల్ పరిధిలోని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో సీఐటీయూ 18వ ఆల్ ఇండియా మహాసభపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ ఆల్ ఇండియా 18వ మహాసభ డిసెంబర్ 31, 2025 నుంచి జనవరి 4, 2026 వరకు విశాఖపట్నంలో జరగనుందని తెలిపారు. ఈ సందర్భంగా డిస్కం ఉపాధ్యక్షుడు శీలం సుబ్బరాయుడు మాట్లాడుతూ, విద్యుత్ సంస్థల్లో ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు ప్రసాదు, నాగరాజు, సుబ్బారావు, చెన్నకృష్ణ, సుబ్బరాయుడు, ప్రశాంత్, ప్రవీణ్, అబ్దుల్ వలీ తదితరులు మాట్లాడుతూ, జనవరి 4, 2026 నాడు జరగబోయే మహాసభ ర్యాలీని భారీగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి

పీలేరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

పీలేరు మండలం గూడరేవుపల్లె పంచాయతీ మర్రిమాకులపల్లెకు చెందిన బి. ఆనంద (55) తమ అల్లుల్లు వినోద్, హరి. తమ్ముడు కలసి సూరప్ప చెరువుకు చేపల వేటకు వెళ్లారు. ఈ క్రమంలో చెరువులో వల వేసి తీసే క్రమంలో నీటి లోపల ఉన్న పాచి తగులుకుని మునిగిపోయాడు. ఆయన అల్లుళ్లకు ఈత రాకపోవడంతో గ్రామస్తులకు తెలిపారు. గ్రామస్తులు చెరువులోంచి ఆనందను వెలికి తీశారు. అయితే అప్పటికే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్థం నిమిత్తం పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు.

## ఆర్ఎస్ ఫౌండేషన్ సేవలను అభినందించిన ఎంఈఓ

బద్వేలు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల అమ్మవారిశాలలో ఆర్.ఎస్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు భోజన ప్లేట్లు, వాటర్ బాటిల్స్, గ్లాసులు పంపిణీ చేయడం జరిగిందని ఆర్.ఎస్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు మరియు ఎన్. టి. ఏ నాయకులు మానుగుంట రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ మండల విద్యాధికారి మల్లిక హాజరైనారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ మల్లిక మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన భోజనం ప్లేట్లు, వాటర్ బాటిల్స్, గ్లాసులు, నోట్ బుక్స్ వంటి కనీస అవసరాలను తీరుస్తున్న ఆర్.ఎస్ ఫౌండేషన్ను సేవలను అభినందించారు. విద్యార్థుల కనీస అవసరాలు తీర్చడం ఆర్ఎస్ ఫౌండేషన్ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురవయ్య ఎన్‌టిఏ నాయకులు కూరాకు రవీంద్ర, కూరాకురవి, ప్రభాకర్, ఆనంద్ లు పాల్గొన్నారు.

## పి.వి.రావు ఆశయ సాధన మార్గదర్శకం

పీలేరు డిసెంబర్ 22 ప్రభాతవార్త:



వర్ధంతిని జరుపుకుంటున్న దృశ్యం

పి.వి.రావు ఆశయ సాధనకు ముందుకు సాగాలని నేడు మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివిరావు 20వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో నివాళులార్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను పునికిపుచ్చుకున్న పి.వి. రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాలమహానాడును బలోపేతం చేసి మాలల ఐక్యతకు ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు దుబ్బా శ్రీకాంత్, మాలమహానాడు సీనియర్ నాయకులు కె.మురగేష్,మండల సహాయ కార్యదర్శి అర్పింటి రెడ్డెప్ప, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తూరు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఇర్షాద్ ఎంటర్ ప్రైజెస్ ఆకస్మిక తనిఖీ

మైదుకూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



మండలంలోని వనిపెంట లో మండల వ్యవసాయ అధికారి, క్వాలిటీ కంట్రోల్ ఇన్స్పెక్టర్ ఆకస్మికంగా ఇర్షాద్ ఎంటర్ ప్రైజెస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో జైకిసాన్ స్టాక్ ఏమైనా ఉందా అని అడిగి షాప్‌లో తనిఖీ చేశారు. అంతే కాకుండా రైతులకు ఎరువులు, మందులు రసీదులు లేకుండా వ్యాపారం కొనసాగిస్తే కఠిన చర్యలు ఉంటాయని అలాగే రైతులు కూడా ఎరువులు మందులు కొన్నప్పుడు రసీదు తీసుకోవాలని ఎవరైనా మోసం చేసినట్లు తేలితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ బాలగంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

## నీటి ట్యాంకును రిపేరు చేయించండి

సుండుపల్లె, డిసెంబర్ 22,ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముదుంపాడు గ్రామం పరికిబండ బిడికిలో దాదాపుగా 110 కుటుంబాలు జీవిస్తున్నారు దాదాపుగా 35 సంవత్సరాల క్రితం నీటి ట్యాంకును నిర్మించి ఉన్నారు. ప్రస్తుతము ట్యాంకుకు రంధ్రాలు పడి నీరంతా వృధాగా పోతున్నదని రిపేరు చేయించాలని అలాగే వర్షాకాలం వస్తే ఊరంతా బురద మయం అవుతుందని దయవుంచి సిమెంట్ రోడ్డు వేయించాలని, త్రాగు నీటి బోరు చెడి పోయి దాదాపు 4 సంవత్సరాలు అవుతుందని ఎన్నోసార్లు సర్పంచ్‌కు పంచాయతీ వారికి తెలిపిన పట్టించు కోవడం లేదని సోమవారం ప్రజావేదికలో జాయింట్ కలెక్టర్‌కు అర్జీ ఇవ్వడం జరిగిందని ఎపిసిఆర్‌పిఎఫ్ ఉత్తమ ఆదర్శ రైతు అమృనాయక్ తెలియజేసారు.

## స్టేట్ బార్ కౌన్సిల్ ఎలక్షన్లో గెలిపించండి

పీలేరు డిసెంబర్ 22 ప్రభాతవార్త:



అభ్యర్థిస్తున్న టీఎల్ వెంకటేష్

పీలేరు పట్టణంలో యువ న్యాయవాది టీయల్ వెంకటేష్ కార్యాలయంలో న్యాయవాదులు మహమ్మద్ ఇర్ఫాన్, చాంద్ భాషా, సయ్యద్ జావిద్, లాయర్‌ను పిలిచి వారికి ఐఎల్ రాష్ట్ర అధ్యక్షుడు చలసాని అజయ్‌కుమార్ ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎలక్షన్లో పోటీ చేస్తున్న సందర్భంగా సంబంధించిన డైరీలను, క్యాలెండర్లను, ఇచ్చి మొదటి ప్రాధాన్యత ఓటును వెయ్యాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లాయర్లు ఎదుర్కొంటున్న సమస్యల పైన వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఇండియన్ లాయర్ అసోసియేషన్ అన్నారు.

## పంచాయతీ స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

పీలేరు , డిసెంబర్ 22 ప్రభాతవార్త:

స్థానిక పద్మావతి నగర్లో పీలేరు గ్రామ పంచాయతీకి చెందిన స్థలంలో అక్రమ కట్టడాలపై ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దెల అమృతేజ, ఏబీఎం ఎస్ఏజేసీ రాయలసీమ అధ్యక్షుడు గుర్రం నారాయణ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మావతి నగర్లో విలువైన స్థలం కావడంతో ప్రయివేట్ వ్యక్తులు గత వారం రోజులుగా రాత్రి సమయంలో నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఈ విషయం స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రామ పంచాయతీ స్థలాన్ని కాపాడాలని కోరారు. ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయిసంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల ప్రిన్సిపాల్‌గా నారాయణ

పీలేరు , డిసెంబర్ 22 ప్రభాతవార్త

పీలేరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ గా పి. నారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న సుబ్రమణ్యం బదిలీపై వెదురుకుప్పం వెళ్లారు. నెల్లూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో అధ్యాపకులుగా ఉన్న పి. నారాయణ పదోన్నతిపై పీలేరుకు వచ్చారు. సోమవారం ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు.

## కమిటీలో బద్వేల్‌కు సముచిత స్థానం.

బద్వేలు అర్బన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :







మైదుకూరు పట్టణంలోని డిసిఎల్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కౌన్సిల్ సమావేశాలలో జిల్లా కమిటీ ఎన్నికలలో బద్వేల్‌కు సముచిత స్థానం లభించింది. బద్వేలు ప్రాంతం నుండి జిల్లా అధ్యక్షులుగా మాదన విజయ కుమార్ ఎన్నిక కాగా, జిల్లా కార్యదర్శిగా బద్వేల్ పట్టణంలోని గుప్తానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కేతగాని సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా కన్వీనర్‌గా బద్వేల్ మండలంలోని రాంనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న టి.శివప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్‌గా గోపవరం మండలం రాధాకృష్ణనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పి.ఎస్.హెచ్.ఎం పనిచేస్తున్న వీరదాసరి క్రిస్టఫర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చేస్తున్న కృషికి యుటిఎఫ్ జిల్లా కమిటీ గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన సౌకర్యాల కోసం ఉపాధ్యాయులను కూడగట్టి ఉద్యమాలు చేపడతామన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహణ

బద్వేలు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ప్రముఖ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించేలా పాఠశాల ప్రాంగణం విద్యా ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో భాగంగా గణిత భావనలపై ఆకర్షణీయమైన తరగతి గది సెషన్లు, ఇంటరాక్టివ్ క్విజ్‌లు, సృజనాత్మక గణిత ఆధారిత ఆటలు నిర్వహించారు. విద్యార్థులు గణిత నమూనాలను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఖదీరుల్లా మాట్లాడుతూ, గణిత ప్రపంచానికి రామానుజన్ చేసిన విశిష్ట సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగ సుబ్బరాయుడు, సిబ్యాచ్ ఇన్‌చార్జ్ మణికంఠ, ప్రైమరీ ఇన్‌చార్జ్ షబీనాతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జిల్లా యుటిఎఫ్ ఎన్నికలు ఏకగ్రీవం

పీలేరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త :





స్థానిక తిరుపతి మార్గంలోని కళ్యాణమండపంలో జరిగిన అన్నమయ్య జిల్లా నాలుగవ కౌన్సిల్ సమావేశంలో మదనపల్లి జిల్లా యుటిఎఫ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. మదనపల్లి జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఎస్.శివారెడ్డి అధ్యక్షులు. బి చంద్రశేఖర్ సహాధ్యక్షులు ఎన్.రవి ప్రకాష్ ,కే శ్రీలత, ప్రధాన కార్యదర్శి కే హేమలత, కోశాధికారి టి. భాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు యం. భానుశ్రీ, పి. వెంకటరమణ, కే .ఆదినారాయణ, ఎ.అక్రమ భాష, కే. విజయకుమార్, కే. ఆనంద రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ టి. సుధాకర్ నాయుడు, ఆడిట్ కమిటీ మెంబర్లు శివశంకర్, ఎస్ వేణుగోపాల్, ఎస్ అఫ్రోజ్ రాష్ట్ర కౌన్సిలర్ వి. సురేందర్ రెడ్డి, మోడల్ స్కూల్ జిల్లా కన్వీనర్ ఎస్.సాధిక్ ఆలి , కో కన్వీనర్ అమృత ప్రియదర్శిని మొదలైన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర శాఖకు మరియు అన్నమయ్య జిల్లా శాఖకు యుటిఎఫ్ కార్యకర్తలకు ఉపాధ్యాయులకు అన్నమయ్య మరియు మదనపల్లి జిల్లా యుటిఎఫ్ శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా రామానుజన్ జయంతి

బద్వేలు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన ప్రాజెక్టు నమూనాలను తయారు చేసుకొని సందర్శన నిమిత్తం చాలా చక్కగా ప్రదర్శించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ప్రాజెక్ట్ నమూనాల గురించి చాలా చక్కగా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఏజీయం శ్రీనివాసులు, ప్రిన్సిపల్ ప్రవీణ్, శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ మాట్లాడుతూ అపారమైన మేదస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన రామానుజం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీయం శ్రీనివాసులు, ప్రిన్సిపల్ ప్రవీణ్, అకడామిక్ డీన్ నరసింహులు, వైస్ ప్రిన్సిపల్ రఘురామిరెడ్డి, పావని, రాజేశ్వరి, భారతి ఏఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దోమలను అంతరింప చేయడమే ధ్యేయం

బద్వేలు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



దోమలను అంతరింప చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి అన్నారు. బద్వేల్ మండలం, తిప్పనపల్లెలో దళితవాడలో 300 ఇళ్లను సైపోనోత్రిన్ స్ప్రేయింగ్ చేశారు. డ్రైనేజీ కాలువలు ఇళ్లల్లో ప్రతి మూలలో స్ప్రేయింగ్ చేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, గత రెండు వారాల నుండి ఆ గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టి లార్వా, ఫీవర్ సర్వే చేయడం జరిగిందన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య మాట్లాడుతూ, సొంత వైద్యం ప్రమాదకరమన్నారు. మండలంలో ఎక్కడ అవసరమైతే అక్కడ మెడికల్ క్యాంపులను, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ ప్రభావతి, పల్స్ పోలియో సూపర్వైజర్ వీరి జనార్దన్ రావు ,వైద్య సిబ్బంది ఏఎన్ఎం మల్లేశ్వరి, సచివాలయం సెక్రటరీ సుజాత, జయమ్మ, స్వరూప రాణిలు పాల్గొన్నారు.

## గణిత శాస్త్రస మేధావి శ్రీనివాస్ రామానుజన్

గాలివీడు, డిసెంబర్ 22(ప్రభాతవార్త):



శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్ర మేధావి అని మండల విద్యాశాఖ అధికారి పిల్లి నాగరాజు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రవిచంద్ర సీబీఎస్ఈ స్కూల్‌లో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. లెక్కల లోకంలో ఒక మేధావి రామానుజన్ అని గణితశాస్త్రంలో అద్భుతాలు శృతించారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు ఆయన్ను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం షింటోఇమ్మానుయల్, సైజుథామస్, ప్రిన్సిపాల్ లిజాజాయ్, శీజాషింటో, వైస్ ప్రిన్సిపల్ గరుడప్ప, కో ఆర్డినేటర్ విజయభాస్కర్‌రెడ్డి, గణిత ఉపాధ్యాయులు రమేష్‌బాబు, శివప్రసాద్, స్వాతి, హేమలత, ఉపాధ్యాయలు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు నిలిపాలని ఫిర్యాదు

గాలివీడు, డిసెంబర్ 22(ప్రభాతవార్త):



గాలివీటి గంగమ్మ ఆలయం సమీపంలో జరుగుతున్న మసీద్ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గొట్లమిట్ట శ్రీనివాసులురెడ్డి గాలివీడు మండల ప్రజల అభ్యర్థన మేరకు కలెక్టర్‌ను ఆశ్రయించారు. గంగమ్మ ఆలయానికి సుమారు వంద మీటర్ల దూరంలో ముస్లిం సోదరులు ఉద్దేశ్యపూర్వకంగా మసీదు నిర్మాణ పనులు చేపట్టారన్నారు. హిందూ దేవాలయానికి అతి సమీపంలో ముస్లింల ప్రార్థనా మందిరం నిర్మాణం జరిగితే భవిష్యత్తులో ఉత్సవాలు, ఇతర కార్యక్రమాల సమయంలో మతపరమై సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యపై జోక్యం చేసుకుని మసీదు నిర్మాణ పనులను నిలిపివేయాలని వినతిపత్రంలో బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

## శిరీష కుటుంబానికి ఆర్థిక సహాయం

లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 22, ప్రభాతవార్త

వీరబల్లి మండలానికి చెందిన శిరీష ఇటీవలే కువైట్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందింద ఆ డబ్బును లక్కిరెడ్డిపల్లి సీఐ కృష్ణరాజు నాయక్ కు అందజేశారు సోమవారం ప్రవాస ఆంధ్రులు అందజేసిన 210,000 రూపాయలు శిరీష కుటుంబ సభ్యులకు సీఐ కృష్ణరాజు నాయక్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డబ్బులు వృధా చేయకుండా పాప పేరుతో పిక్స్ డిపాజిట్ చేయాలని అలాగే ఆ పాప బాగా గోలు చదువు పట్ల ప్రభాస ఆంధ్రులు మరింత ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపినట్లు ఆయన తెలిపారు ఆ కుటుంబానికి అండగా ఉంటావని ప్రవాసాంధ్రులు ఆంధ్రులు తెలిపారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శిరీష కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

### సబ్‌కలెక్టరేట్ వద్ద సిపిఐ నాయకులు ధర్నా

మదనపల్లె, డిసెంబర్ 22 ప్రభాతవార్త :



ధర్నా చేస్తున్న దృశ్యం

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సోమవారం సబ్ కలెక్టరేట్ వద్ద సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.క్రిష్ణప్ప మాట్లాడుతూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్, మిషన్ ఆజీవికా (గ్రామీణ అనే కొత్త బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. వ్యవసాయ కూలీల జీవనోపాధి దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వానికి పేదలే బుద్ది చెబుతారన్నారు. పార్లమెంటులో ప్రజలు, మేధావులు, పౌరసంఘాల, సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వచ్ఛందసంస్థలు, రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. గత యూపిఏ ప్రభుత్వం చట్టం తెచ్చే ముందు అందరి అభిప్రాయాలు తీసుకునేదన్నారు. మోడీ ప్రభుత్వం నియంత్రత్వంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శివారెడ్డి, సాంబశివ, మురళీ, మాధవ్, తిరుమల, చిన్నప్ప, బాలు,సిద్దన్న, నీలావతి పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం జయప్రదం చేయాలి

### గడప లోపలే కులం... గడప దాటితే మనమంతా హిందువులం...





బద్వేల్ అర్బన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త : ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బద్వేల్ పట్టణంలోని ఈనెల 28వ తారీకు ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణ మండపంలో జరగబోవు హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్యక్రమ అధ్యక్షులు పెరుగు వెంకటయ్య, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి గౌరవాధ్యక్షులు చెన్నమరాజు రామకోటి రాజు, అక్కి సంజీవరెడ్డి, పెద్ది సుధాకర్, అక్కి రాజశేఖర్ రెడ్డి, పత్తిపాటి నరసింహారావు, సండ్రా సునీల్, బయన బోయిన శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పెరుగు వెంకటయ్య, రామకోటిరాజు, పెద్ది సుధాకర్ తో పాటు పలువురు మాట్లాడుతూ కలియుగంలో సంఘటన శక్తికే అంతిమ విజయం అని ఈ సంఘటన ఐక్యమత్యం నిర్మాణం కోసం ప్రతి హిందువుల ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసం ప్రతి ఒక్కరిలోనూ జాతీయ భావాలను నిర్మాణం చేస్తూ హిందూ సమాజాన్ని జాగృత చేయడం కోసం అనేక సంవత్సరాల నుంచి నిరంతరం సంఘం పనిచేస్తుందన్నారు, ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనాన్ని బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో రాఘవేంద్ర గ్రాండ్ కల్యాణ మండపంలో నిర్వహించడం జరుగుతుందని కావున బద్వేల్ పట్టణ పరిసర ప్రాంతంలోని ప్రతి ఒక్క హిందూ సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మన బద్వేల్ సంఘం మండలంలో ఉన్న ప్రతి గ్రామం నుంచి వందలాదిమంది కుటుంబాలతో బంధుమిత్రులతో పాల్గొనేలా అందరూ ఐక్యతగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు, గత మూడు రోజుల నుంచి బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు దేవాలయాల కమిటీ, ఆలయ పూజారులకు ప్రముఖులకు నాయకులకు అధికారులకు పుర ప్రజలందరికీ కూడా హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రికలను ఆర్ఎస్ఎస్ నాయకులు పలువురికి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామీజీ అచలానంద ఆశ్రమం నుండి అలాగే జిల్లా బౌద్ధిక్ ప్రముఖ పామిరెడ్డి జయపాల్ రెడ్డి, బౌద్ధిక్ ప్రముఖ మహిళా వక్త వెలగల ధనలక్ష్మి మరియు క్లాస్ వన్ కాంట్రాక్టర్ వర్లకొండ ప్రసాద్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొనడం జరుగుతుందని వారు తెలియజేశారు.

**విరాళాలు :** హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కోట సుమన్ సతీమణి డాక్టర్ వై.వి సరస్వతి కుటుంబ సభ్యులు రూ.10వేలు, అలాగే పట్టణంలోని పలువురు వారి వంతు విరాళాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఆవులేటి శేఖర్ రాయల్, మనోజ్ మరియు పలువురు పాల్గొన్నారు, మారి కొందరు కూడా హిందూ సమ్మేళనం కార్యక్రమానికి విరాళాలు సహకరించి జరగబోయే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ కోరారు.

## ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంటుకు విద్యార్థులు

వేంపల్లి: డిసెంబర్ 22 (ప్రభాతవార్త)



ఒంగోలు క్యాంపస్ మరియు ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లలో ఇటీవల నిర్వహించిన ఇంటర్ క్యాంపస్ క్రికెట్, వుట్‌బాల్, త్రో బాల్ టోర్నమెంట్లలో ఆర్.కె వ్యాలీ క్యాంపస్ కు చెందిన విద్యార్థులు ప్రతిభావంతమైన ప్రదర్శన కనబరిచి ఆర్జీయూకేటీ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్స్‌కు ఎంపికయ్యారు. ఈ టోర్నమెంట్స్ లో ఆర్.కె వ్యాలీ విద్యార్థులు అన్ని విభాగాలలోనూ అత్యుత్తమ ఆటతీరుతో ఆకట్టుకున్నారు. ఎంపికైన విద్యార్థులు ఆర్జీయూకేటీ విశ్వవిద్యాలయం తరఫున ఈ నెల మరియు వచ్చే నెల, కేరళ యూనివర్సిటీ, ఆంధ్ర యూనివర్సిటీ, సత్యభామ యూనివర్సిటీలలో జరిగే టోర్నమెంట్స్ లలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆర్కే వ్యాలీ క్యాంపస్ డైరెక్టర్ ఏవీఎస్ఎస్ కుమార్ స్వామి గుప్తా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెనుగొండ రవికుమార్, వ్యాయామ విద్యా విభాగానికి చెందిన ఫిజికల్ డైరెక్టర్ పి. వి రమణారెడ్డి, వి. బాల ఓబయ్య మరియు సహమద్ బేగం ఎన్నికైన విద్యార్థులను అభినందించారు. ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్స్ లో కూడా ఆర్. కె వ్యాలీ పేరు నిలబెట్టాలని విద్యార్థులు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలి

రాయచోటి టౌన్,డిసెంబర్ 22 ప్రభాతవార్త



పిజిఆర్ఎస్ అర్జీలను అధికారులు సకాలంలో, నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

## జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

మదనపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త



పట్టణంలోని మల్లికార్జున సర్కిల్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడం, దైనందిన జీవితంలో గణిత ప్రాధాన్యతను తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి, ఏజీఎం సు రేష్, ఆర్ఐ శ్రీధర్‌లు పాల్గొన్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి అధ్యక్షత వహించారు. విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలు, చార్ట్‌లు, ప్రదర్శనలను అతిథులు వీక్షించి అభినందించారు.అతిథులు మాట్లాడుతూ గణితం శాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, విద్యార్థులు గణితంపై భయం తొలగించుకుని సాధనతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమం చివరలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ నూర్, సి ఇంచార్జ్ వెంకటేష్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జెస్, గణిత ఉపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వి.ఎస్.ఎన్. సిద్ధార్థలో గణిత విజ్ఞానమేళ

పీలేరు డిసెంబర్ 22 ప్రభాతవార్త:



ప్రదర్శనలను తిలకిస్తున్న దృశ్యం

స్థానిక పీలేరు పట్టణంలోని విఎస్ఎం సిద్ధార్థ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదినమును పురస్కరించుకొని గణిత దినోత్సవం, గణిత విజ్ఞానమేళాను అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా గణితదినోత్సం ప్రాముఖ్యతను మరియు శ్రీనివాసరామానుజన్ గొప్పతనాన్ని విద్యార్థులకు పాఠశాల అధినేత్రి మాధవి, గణిత ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన గణిత ఫజిల్, వింత చదరాలు, గణితనమునాలు మరియు జియో బోర్డులు విద్యార్థులకు, మరియు తల్లిదండ్రులకు కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ సి.సురేష్ గణితదినోత్సవం ప్రాముఖ్యతను మరియు వివిధ గణిత శాస్త్రజ్ఞుల గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో V.S.N విద్యాసంస్థల అధినేత్రి మాధవి, పి. సురేష్, విక్రమ్, జయప్రకాష్, విజయ్. శ్రీనివాసులు, పురుషోత్తం, సురేంద్ర, కిరణ్, శ్వేత, రమేష్, మనోజ్, మాధవి, శిరీష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుమలకు గోవింద భక్తులు

ముద్దనూరు,డిసెంబర్ 22 ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాజగురువాయ పల్లె గ్రామం ఆంజనేయస్వామి దేవాలయం నుంచి సోమవారం గోవింద భక్తులు 20వ మహాపాద యాత్రగా తిరుమలకు బయలుదేరినట్లు కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి రోజున స్వామి వారి దగ్గరికి పాదయాత్రగా బయలుదేరి గత 20 సంవత్సరాలుగా స్వామి వారిని దర్శించుకుంటున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహి అనంతరం గోవింద భక్తులు మాల ధారణతో కోలాట బృందం లతో అంగరంగ వైభవంగా సుమారు 250 మంది భక్తులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గోవింద భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సివిల్ ఇంజనీరింగ్‌పై అవగాహన

కురబలకోట డిసెంబర్ 22 ప్రభాతవార్త



అధునాతన సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణ పద్ధతులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ముఖ్య అతిథి కళాశాల పూర్వ విద్యార్థి పి .కార్తీక్ అన్నారు. సోమవారం మీట్స్ యూనివర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం వారు మీట్స్ అల్యూమినివెల్ఫేర్ అసోసియేషన్ మరియు అమెరికన్ సొసైటీ సివిల్ ఇంజనీర్ మీట్స్ స్టూడెంట్సు చాప్టర్ ఆధ్వర్యంలో అధునాతన సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణ పద్ధతులపై మూడు రోజులు పాటు అవగాహనవర్క్ షాపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కళాశాల పూర్వ విద్యార్థి పి. కార్తీక్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞాన రంగంలో సివిల్ ఇంజనీరింగ్ యొక్క పాత్ర కీలకమన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సివిల్ ఇంజనీర్లు భవిష్యత్తు అవసరాలకు తీర్చగల మోలిక నిర్మాణాలను రూపొందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివాగాధిపతి డాక్టర్ ఎన్ విజయ్ కుమార్ డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దీపాంకర్ హాయ్‌అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ నాగస్వేత కోఆర్డినేటర్ కే అనిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి హై స్కూల్‌లో 'గణిట్‌ఎక్స్' గణిత ప్రదర్శన

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 22, ప్రభాత వార్త



గీతాంజలి హై స్కూల్‌లో సోమవారం 'గణిట్‌ఎక్స్' గణిత ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అరుణ మాట్లాడుతూ గణితం దైనందిన జీవితంతో పాటు వివిధ వృత్తి రంగాల్లో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గణితం విద్యార్థుల్లో సహనం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. భారతదేశానికి గర్వకారణమైన మహా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌ను స్మరించుకుంటూ, విద్యార్థులు గణితాన్ని ఆసక్తితో, అవగాహనతో నేర్చుకోవాలని ప్రోత్సహించారు. గణిత మేళాను నిర్వహించేందుకు సువర్ణావకాశం కల్పించిన పాఠశాల యాజమాన్యానికి, ముఖ్యంగా చైర్మన్ శివరామి రెడ్డి మరియు కరస్పాండెంట్ శ్రీయలకు ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు గణితాన్ని దైనందిన జీవితానికి అనుసంధానిస్తూ సృజనాత్మక నమూనాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను ఉపాధ్యాయులు సందర్శకులు అభినందించారు.

## నిజాయితీ చాటుకున్న టీటీడీ మేళం ఉద్యోగి

రాజంపేట,డిసెంబర్22 ప్రభాతవార్త

రోడ్డుపై పడి ఉన్న మొబైల్ దొరికితే గుట్టుచప్పుడు కాకుండా తీసుకువెళ్లే ఈ రోజుల్లో ఓ టిటిడి ఉద్యోగి తనకు దొరికిన విలువైన మొబైల్ ను యజమానికి అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు.తాళ్లపాక టీటీడీ దేవాలయాలలో మేళం ఉద్యోగిగా పని చేస్తున్న పందిళ్లపల్లి కోటేశ్వరయ్య కి సోమవారం మన్నూరు లో మొబైల్ ఫోన్ దొరికింది. దొరికిన మొబైల్ కాల్ డేటాలో కనిపించిన కొన్ని నెంబర్లకు ఫోన్ చేశాడు. మొబైల్ ఎవరిదో తెలిసింది. మొబైల్ ఎవరిదో నిర్ధారణ చేసుకున్న తర్వాత న్యాయవాది, బీజేపీ నాయకులు తోట శ్రీనివాస్ ధీరజ్ ఆఫీసులో ఆ మొబైల్ ను తిరిగి ఓనర్ కి అప్పగించడం జరిగింది. కోటేశ్వరయ్య చూపిన నిజాయితీకి అందరూ అభినందనలు తెలిపారు.

## తుమ్మలూరు సచివాలయం తనిఖీ

పెండ్లిమర్రి, డిసెంబరు 22, ప్రభాతవార్త:

మండలంలోని తుమ్మలూరు సచివాలయాన్ని సోమవారం డిప్యూటీ ఎంపీడీవోలు రామసుబ్బారెడ్డి, సుదర్శన్‌రెడ్డిలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అలాగే సర్వేలు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల నుంచి ఎవైనా అర్జీలు వస్తే వాటిని వెంటనే పరిష్కరించాలని అర్జీదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా గణిత దినోత్సవం

బద్వేల్ అర్బన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేల్ నందు భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పాఠశాల గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించేందుకు రంగవల్లులు, టిఎల్ఎం మేళా, క్విజ్, డ్రాయింగ్ వంటి వివిధ పోటీ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ. రామయ్య మాట్లాడుతూ, గణిత దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో తార్కిక ఆలోచనాశక్తి, సృజనాత్మకత మరియు గణితంపై ప్రేమను పెంపొందిస్తాయని తెలిపారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ. రామయ్య, ఇంటర్మీడియట్ ఇన్చార్జ్ ఈ. జకరయ్య, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జి. భారతిలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు డి.సి.సుబ్బారావు, జి.ప్రకాష్‌రావు, కే.వెంకటేశ్వర్లు, పాండు రంగయ్య, ఎన్.వి.శేషారెడ్డి, ఎం.రెడ్డిలలిత, యం.రామసుబ్బయ్య, పి.ఆర్థర్, జె. విజయ భారతి,ఎస్. థామస్ ఫ్రాన్సిస్ బాబు, బి. వెంకటసుబ్బయ్య, వై. ఓబయ్య, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

పీలేరు డిసెంబర్ 22, ప్రభాతవార్త:



శ్రీనివాస రామానుజన్ గురించి వివరిస్తున్న ఉపాధ్యాయులు

సోమవారం పట్టణంలోని శ్రీ భువన విద్యాలయంలో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత పితామహుడు, భారతదేశ గర్వకారణమైన మహానుభావుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన వివిధ గణిత శాస్త్ర నమూనాలను ప్రదర్శించి, గణితంలోని సూత్రాలు, సిద్ధాంతాలను సులభంగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపాల్ గుణ లక్ష్మి మాట్లాడుతూ జాతీయ గణిత దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. అలాగే శ్రీనివాస రామానుజన్ గణిత రంగంలో చేసిన అద్భుతమైన కృషి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును పొందిందని, ఆయన జీవిత ప్రయాణం విద్యార్థులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కష్టపడి చదివితే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని రామానుజన్ జీవితం తెలియజేస్తుందన్నారు. విద్యార్థులు గణితాన్ని భయపడకుండా ఆసక్తితో అధ్యయనం చేయాలని, ప్రాయోగికంగా నేర్చుకుంటే గణితం మరింత సులభంగా అర్థమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

## మున్సిపాలిటీలో విలీనం వద్దంటూ గ్రామస్తుల ధర్నా

బద్వేల్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త



బద్వేల్ రూరల్ మండల పరిధిలోని చింతల చెరువు పంచాయతీకి చెందిన బయనపల్లి గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయవద్దంటూ గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సోమవారం గ్రామంలోని మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డుపై ధర్నా నిర్వహించారు. చింతలచెరువు పంచాయతీలోని బయనపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, ఓసీ కాలనీలు ఉన్నాయి. ఈ గ్రామాన్ని మున్సిపాలిటీలో కలుపుతున్నామని అధికారులు చెబుతుండటంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ కాలనీలో సుమారు 100 కుటుంబాలు, బీసీ, ఓసీ కాలనీల్లో కలిపి 250 కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. తాము కూలి పనులు, నాళిపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలమని, మున్సిపాలిటీలో విలీనం చేస్తే జీవన భారం పెరుగుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. "మాకొద్దు.. మాకొద్దు.. మున్సిపాలిటీలో కలపొద్దు" అంటూ గ్రామస్తులు నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు. ధర్నా జరుగుతున్న సమయంలో పోలీసులు అక్కడికి చేరుకొని, అనుమతి లేకుండా నిరసన చేయవద్దని సూచిస్తూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఇప్పటికే ఎంఆర్వో, ఆర్డీఓ, మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్‌కు తమ అభిప్రాయాన్ని తెలియజేశామని చెప్పారు. అయినప్పటికీ అధికారులు గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేస్తామని చెబుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దయచేసి తమ గ్రామాన్ని మున్సిపాలిటీలో చేర్చకుండా, పేద ప్రజల కష్టాలను పరిగణలోకి తీసుకోవాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటున్నారు.

## నారాయణ స్కూల్లో ఘనంగా మ్యాథమెటిక్స్ డే

వేంపల్లె: డిసెంబర్ 22 (ప్రభాత వార్త)



భారత మ్యాథమెటిషియన్ రామానుజం పుట్టినరోజు సందర్భంగా జాతీయ మ్యాథమెటిక్స్ డే ను నారాయణ స్కూల్లో సోమవారం ఘనంగా నిర్వహించినట్లు నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టే నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కొట్టే నారాయణ రెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రం పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవడం వలన వారిలో సృజనాత్మకత పెరిగి భవిష్యత్తులో మంచి విజయాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర ఉపకరణాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శివోహం ఆధ్వర్యంలో అన్నప్రసాద సేవ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త



ప్రతి సోమవారం శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే అన్నప్రసాద సేవ ఈ సోమవారం పట్టణానికి చెందిన పాలగిరి యల్లారెడ్డి, సుబ్బమ్మ, సతీష్ రెడ్డి, కీర్తి, శ్వాస్తిక్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు గత 4 సంవత్సరాల నుండి శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు ప్రతి సోమవారం ఎంతోమంది ఆకలి తీరుస్తున్నారని ఇది అభినందనీయమని వివరించారు. వారి సేవా కార్యక్రమాలు చూసి తాము భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో ఈ వారం తాము కార్యక్రమానికి సహకారం అందజేశామని తెలిపారు. శివోహం వారి సేవలు మరింత కాలం నిరాటంకంగా కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ సూపర్ సక్సెస్

### సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్



సిద్ధవటం డిసెంబర్ 22 ప్రభాతవార్త

ఇన్నాళ్లు నిశ్శబ్దంగా 12 రోజులుగా సిద్ధవటం మండల సాధన కొరకై చేస్తున్న రిలే నిరాహార దీక్షల ఉద్యమం రెట్టింపు చేశారు. ఉమ్మడి జేఏసీ సభ్యులు చలో కలెక్టరేట్ పిలుపుమేరకు సోమవారం కడప నగరంలో సిద్ధవటం ఒంటిమిట్ట రెండు మండలాలు రాయచోటిలో గెజిట్ నోటిఫికేషన్ విలీనం రద్దు చేయాలని ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం వద్ద గొంతెత్తి తమ హక్కుల కోసం బైఠాయించడంతో ఉద్రిక్తత ఏర్పడింది. జిల్లా కలెక్టర్‌కు తమ ఆంక్షలు డిమాండ్లు గట్టిగా వినిపించేలా నినాదాలు చేశారు. దేశానికి స్వాతంత్రం రాక ముందు సిద్ధవటం జిల్లా పరిపాలన కేంద్రంగా కొనసాగిందని పెన్నా నదికి తరచూ వరద నీరు రావడంతోరాకపోకలు స్తంభించడంతో జిల్లా కేంద్రాన్ని కడపకు తరలింపు చేశారని కడప నగర ప్రజలకు లింగంపల్లి పెన్నా నది నుండి త్రాగునీరు సరపరా అవుతున్నాయని కడప చెన్నై జాతీయ రహదారి జేఎంజే కళాశాల వరకు సిద్ధవటం మండల పరిధిలోకి వస్తుందన్నారు. ప్రజల మనోభావాలను దెబ్బతినే విధంగా విభజించి, పాలిస్తున్నారని కడప జిల్లాలో ఒంటిమిట్ట, సిద్ధవటం గ్రామాలు విలీనం చేసే అంతవరకు ఉద్యమాలు రెట్టింపు చేస్తామన్నారు. ఉమ్మడి జేఏసీ సభ్యులు మాట్లాడుతూ అధికారులు పరిశీలించి రెండు మండలాలు ప్రజల మనోభావాల మేరకు కడప జిల్లాలో విలీనం చేయాలని తెలిపారు. కలెక్టర్‌కు, వినతి ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల జేఏసీ కార్యవర్గ సభ్యులు టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో కార్యవర్గ సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 31 తేదీ గెజిట్ నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు తెలుపవచ్చని ప్రజల మనోభావాలు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల అభిప్రాయం తెలుపుతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్య నిర్వహణ కార్యదర్శి బాలశెట్టి హరిప్రసాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ హరింద్రనాథ్ ఏపీ పంచాయతీరాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పల వెంకటసుబ్బయ్య జేఏసీ సభ్యులు బండారు రాజగోపాలయ్య మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష పాలెం నారాయణ బాలుగారి వెంకటసుబ్బయ్య శనివారం మోహన్ రెడ్డి పోలు వెంకటసుబ్బయ్య సిద్ధవటం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ మల్లు వెంకటసుబ్బారెడ్డి ఉమ్మడి మండలాల జేఏసీ కార్యవర్గ సభ్యులు ప్రజలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జాతీయ గణిత దినోత్సవం

కడప, డిసెంబర్ 22, ప్రభాతవార్త

కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా గణిత ప్రాముఖ్యతను, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించడం ఈ గణిత దినోత్సవం జరుపుకుంటాము అని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ గణితం కేవలం అంకెలతో కూడుకున్నది మాత్రమే కాకుండా, సృజనాత్మక ఆలోచనలకు మరియు కళాత్మక ఆవిష్కరణలకు ఎలా పునాదిగా నిలుస్తుందో తెలియజేస్తుంది అని, 20 వ శతాబ్దంలో ప్రసిద్ధి గాంచిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని అన్నారు.1914 లో లండన్ కు వెళ్ళిన నిరంతర గణిత శాస్త్ర పరిశోధనలు చేసి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టారు. ఫెల్లో ఆఫ్ ట్రినిటీ కాలేజ్ గౌరవం పొందిన తొలి భారతీయుడు, రాయల్ సొసైటీ గౌరవం పొందిన వ్యక్తిగా చరిత్రకెక్కారు. ఈ కార్యక్రమం హెచ్ ఎస్ ఇన్చార్జి విభాగాధిపతి మెరీ జాస్మిన్, సివిల్ హెచ్ఓడీ డాక్టర్ చెన్నకేశవరెడ్డి, హెచ్ఎస్ విభాగ టీచింగ్, నాన్ టీచింగ్ మరియు విధ్యార్థులు పాల్గొన్నారు.

## నిజ జీవితంలో గణితం భాగం : డిఇఓ సుబ్రమణ్యం

రాయచోటి టౌన్ డిసెంబర్ 22 ప్రభాతవార్త

నిజ జీవితంలో గణితం అనేది డబ్బు నిర్వహణ, వంట, ప్రయాణం, ఆరోగ్యం, షాపింగ్ వంటి ప్రతి పనిలోనూ ఒక అంతర్భాగంగా ఉందని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం మధ్యాహ్నం డైట్ నందు జాతీయ గణిత దినోత్సవాన్ని గణితం అధ్యాపకులు శివభాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించి మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి గణితం సహాయపడుతుందన్నారు. ఇది బిల్డింగ్ డిజైన్ల నుండి డిజిటల్ లావాదేవీల వరకు, క్రీడల స్కోరింగ్ నుండి వంటకాల కొలత వరకు దాదాపు ప్రతి రంగంలోనూ ఆధారంగా ఉందన్నారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ప్రతిభ చూపిన ఛాత్రోపాధ్యాయులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, రామానుజన్ అసోసియేషన్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అధ్యక్షులు రవీంద్రబాబు, డైట్ అధ్యాపకులు కేదార్నాథ్, గిరిబాబు యాదవ్, శ్రీనివాసులు, వైసి రెడ్డప్ప రెడ్డి, ఉషా మాధురి, వెంకటసుబ్బారెడ్డి, ఛాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలి

ములకలచెరువు డిసెంబర్ 22 ప్రభాతవార్త

ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని ములకలచెరువు ఎస్ఐ నరసింహుడు సూచించారు. సోమవారం స్థానిక రైల్వే గేట్ నందు ద్విచక్రవాహనదారులతో హెల్మెట్ ధరించి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి గమ్యస్థానానికి చేరుకోవాలని అన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదం నుంచి బయటపడవచ్చు అన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని హెల్మెట్ ధరించి వాహనంలో ప్రయాణించాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.